




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 25 డిసెంబర్ 2023 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 64
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల చతుర్దశి తె.4.57, రోహిణి రా 9.39, వర్జ్యం. మ.1.40 నుంచి 3.16 వరకు తిరిగి రా.3.21 నుంచి 4.59 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.16 నుంచి 1.00 వరకు తిరిగి మ.2.29 నుంచి 3.13 వరకు

# ఇక ఏకపక్ష ఎన్నికలు



- ఓటమి ఖాయమని జగన్‌కు అర్థమైంది
- తన సినిమా అయిపోయిందని జగన్‌కు కూడా తెలుసు
- అరాచకాలు సృష్టించిన జగన్‌ను ప్రజలు క్షమించరు
- అక్రమ కేసులకు భయపడితే మరణశాసనం రాసుకున్నట్టే
- మూడు నెలల్లో ఇంటికి పోయే జగన్ రాజధానిని విశాఖకు మారుస్తాడా?
- నారా చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన పెదకూరపాడు, తణుకు, అమలాపురం, గజపతి నగరం నియోజకవర్గాల వైసిపి నేతలు

రాష్ట్రంలో అరాచకాలు సృష్టిచిన జగన్ను ప్రజలు క్షమించరని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. మన రాతలు తిరగరాసుకునే శక్తి మన చేతుల్లోనే ఉందన్నారు. రాష్ట్రంలో ఉంటే బానిసలుగా ఉండాలి, లేదంటే వదిలి పారిపోయే ఖర్మ ప్రజలకేంటని ప్రశ్నించారు. పెదకూరపాడు, తణుకు, అమలాపురం, గజపతినగరం నియోజకవర్గాల నుంచి పెద్దసంఖ్యలో వైసీపీ నేతలు, కార్యకర్తలు ఆదివారం పార్టీలో చేరారు. చంద్రబాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తన సినిమా అయిపోయిందని జగన్కు కూడా అర్థమైందన్నారు. అందుకే వైకాపా నుంచి రాజకీయ వలసలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రజలు జగన్ని మార్చాలని నిర్ణయించినప్పుడు ఇక ఎమ్మెల్యేలను బదిలీ చేసి ఏం లాభమని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధం చేయకపోతే ఓటు అడగనన్న వ్యక్తి ఇప్పుడు మహిళల భర్తలు, బిడ్డలతో ఏళ్ల తరబడి తాగించేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో పరిశ్రమలన్నీ పారిపోయాయి, ఒక్కరికీ ఉద్యోగం రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో

## అభివృద్ధికి నిదర్శనం
# పులివెందుల



పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం సింహాద్రిపురంలో నూతనంగా నిర్మించిన రోడ్డు వెడల్పు సుందరీకరణ పనులు, వైఎస్సార్ పార్క్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు.

- రూ 36.03 కోట్లతో సింహాద్రిపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి
- వైఎస్సార్ పార్క్‌లో ప్లాజా వాటర్ ఫౌండేషన్, చిన్నపిల్లల ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ , వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణ

## కాంగ్రెస్, టీడీపీ నేతలవి ఉమ్మడి పగటి కలలు

- ఏపీలో జరిగిన రెండు జోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం 3 శాతం ఓట్లు రాలేదన్నారు హస్తం పార్టీ నేతలకు తెలుగుదేశం నేతలు తోడు
- ఐదు సంవత్సరాల్లో ఏపీలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు.
- వైసీపీ ఎంపి విజయసాయిరెడ్డి ఎద్దేవా



2లో

## కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం తక్షణమే చేపట్టండి

- జగన్ 11 లక్షల కోట్లను అప్పు తెచ్చి ఏం చేశాడో చెప్పాలి
- ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక అరాచకం రాజ్యం ఏలుతోంది
- అప్పు చేసిన సొమ్ము నుంచి జనాలకు పంచారా?
- గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోతే చర్యలు ఏవి?
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణ స్వేచ్ఛను
# హరిస్తే సహించం

- 6 గ్యారంటీల అమలుకోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు జోడెద్దుల్లా పని చేయాలి
- సమన్వయం లేకపోతే టార్గెట్ రీచ్ కాలేం
- ఏ నిర్ణయం తీసుకున్నా క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రజాప్రతినిధులు, కలెక్టర్లదే
- ప్రజా పాలన పేరుతో గ్రామసభను నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి
- నిస్సహాయులకు అండగా ఉండి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

3లో





తెలంగాణ స్వేచ్ఛను హరిస్తే సహించమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం నాడు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 6 గ్యారంటీలో అమలు కావాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు జోడెద్దుల్లాగా పనిచేయాలి. అధికారులకు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు సమన్వయం లేకపోతే టార్గెట్ రీచ్ కాలేం. సచివాలయంలో ఏ నిర్ణయం తీసుకున్న క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రజాప్రతినిధులు కలెక్టర్లదే. ప్రజా పాలన పేరుతో గ్రామసభను నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి. నిస్సహాయులకు ప్రభుత్వం అండగా ఉండి సహాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## మిస్ టీన్ ఇండియా వాషింగ్టన్-2023 విజేతగా తెలుగు అమ్మాయి గడ్డం శ్రీయ

- మిస్ టీన్ ఇండియా ఫిలాంత్రపీ యూనివర్స్ 2023 పోటీల్లోనూ విజేతగా నిలిచిన టీనేజర్
- ఇటీవల జరిగిన 11వ ప్రపంచ మహిళా ఉత్సవ పోటీల్లో అందాల కిరీటాలు
- ఐసీఎస్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శ్రీయ

6లో



## అంతా ఇంతే!





## జనవరి 22న రామమందిర
# ప్రారంభోత్సవం

- అయోధ్య ఆలయ ఓపెనింగ్ షెడ్యూల్ విడుదల
- 16న మహా పూజతో కార్యక్రమాలు మొదలు
- 22న దేవ ప్రాణ్ ప్రతిష్ఠ (ప్రతిష్ఠాపన)

6లో

## ఇంట్లో దూషిస్తే నో అట్రాసిటీ

- అలహాబాద్ కోర్టు తీర్పు
- పబ్లిక్ ప్లేస్‌లో కులం పేరుతో దూషించినప్పుడే ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తిస్తుందన్న కోర్టు
- స్కూలు ఓనర్‌పై దాఖలైన కేసు కొట్టేసిన లక్నో బెంచ్
- 1989 యాక్ట్ ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో అవమానించడం నేరమని జడ్జి వ్యాఖ్య

6లో




# ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, టీడీపీ నేతల ఉమ్మడి పగటి కలలు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సాధారణ మెజారిటీ రావడంతో ఆంధ్రప్రదేశ్లో పగటి కలలు కనడానికి హస్త పార్టీ నేతలకు తెలుగుదేశం నేతలు తోడయ్యారని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. తెలంగాణ ఏర్పాటు చేశాక ప్రస్తుత ఏపీలో తాను నామరూపాలు లేకుండా పోయినా ఫరవాలేదని 2013 -14 మధ్య కాలంలో కాంగ్రెస్ భావించిందన్నారు. ఈ జాతీయపక్షం అంచనాలకు అనుగుణంగానే గడచిన పది సంవత్సరాల్లో ఏపీలో జరిగిన రెండు జోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం 3 శాతం ఓట్లు రాలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సమయంలో జరిగిన 2014 పార్లమెంటు ఎన్నికల్లో ఏపీలోని మొత్తం 25 లోక్ సభ నియోజకవర్గాల్లో ఈ పార్టీకి 2.8 శాతం ఓట్లు మాత్రమే దక్కాయని గుర్తు చెశారు. ఒక్క సీటూ దక్కలేదు. తాను ఇచ్చానని చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో నూతన రాష్ట్రావతరణ తర్వాత కాంగ్రెస్ పదేళ్లు ప్రతిపక్ష స్థానానికే పరిమితమైంది. కిందటి నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 39.40 శాతం ఓట్లతో మొత్తం 119 సీట్లకు గాను సాధారణ మెజారిటీకి అవసరమైన 64 స్థానాలు కాంగ్రెస్ సంపాదించిందన్నారు. తెలంగాణలో పదేళ్లుగా ఒక ప్రాంతీయపక్షం పాలన సాగిన నేపథ్యంలో తాము సాధించిన విజయంతో వచ్చే ఏడాది ఏప్రిల్‌మే మాసాల్లో పార్లమెంటుతోపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తమ పరిస్థితి కాస్త మెరుగవుతుందని, నాలుగున్నర సంవత్సరాలకు పైగా ప్రతిపక్ష పార్టీ హోదాలో కునారిల్లుతున్న తెలుగుదేశం పార్టీకి అది తోడ్పడుతుందని కాంగ్రెస్ నేతలు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. 2019 వేసవి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పోటీచేసిన కాంగ్రెస్ పార్టీ సాధించిన ఓట్లు కేవలం 1.17 శాతం. అంటే, మరో జాతీయపక్షం బీజేపీకి పడిన ఓట్ల శాతం (0.84%) కన్నా కాస్త ఎక్కువ. మరి, ఈ ఐదు సంవత్సరాల్లో ఏపీలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు. ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థులకు మేలు చేసే స్థితికి ఎదుగుతామని ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ కలలు కంటున్నారని చెప్పారు.

# అభివృద్ధికి నిదర్శనం పులివెందుల

- రూ 36.03 కోట్లతో సింహాద్రిపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి
- వైఎస్సార్ పార్క్‌లో ప్లాజా వాటర్ ఫౌండేషన్, చిన్నపిల్లల ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ , వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణ



వైఎస్సార్ జిల్లా నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. వైఎస్సార్ జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం సింహాద్రిపురంలో నూతనంగా నిర్మించిన రోడ్ల వెడల్పు సుందరీకరణ పనులు, వైఎస్సార్ పార్క్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రారంభించారు. పాడా నిధులతో పులివెందుల నియోజకవర్గం, సింహాద్రిపురం మండల కేంద్రంలో రూ 11.6 కోట్లతో నూతనంగా సుందరీకరరించిన రోడ్లు, జంక్షన్లను సీఎం జగన్ ప్రారంభించారు. ఇందులో ఫోర్ లైన్ సీసీ రోడ్, బీటీ రోడ్ జంక్షన్లు ఉన్నాయి. అనంతరం రూ 5.5 కోట్ల నిధులతో 1.5 ఎకరాల్లో సుందరంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ పార్కును ఆయన ప్రారంభించారు. ఇందులో ఎంట్రీలో ప్లాజా వాటర్ ఫౌండేషన్, చిన్నపిల్లల ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ , వైఎస్సార్ విగ్రహాలను అందంగా ఏర్పాటు చేశారు. అనంతరం రూ 3.19కోట్ల పాడానిధులతో నిర్మించిన న్యూ తహశీల్దార్ ఆఫీస్ బిల్డింగ్ ను, రూ 2 కోట్ల నిధులతో నిర్మించిన న్యూ పోలీస్ స్టేషన్ ను,రూ 3.16 నిధులతో నిర్మించిన ఎంపీడీవో ఆఫీసును ఆయన ప్రారంభించారు. సింహాద్రిపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన సీఎం జగన్కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వెంట జిల్లా ఇంఛార్జి, మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు, జెసి గణేష్ కుమార్, పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల ఆర్డీవో వెంకటేశం, నాయకులు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం తహశీల్దార్ డి. మహబూబ్బాషా, ఎంపీడీవో జి కృష్ణమూర్తి, పోలీస్ అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు సీఎం జగన్ క్రిస్మస్ శుభాకాంక్షలు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారని ముఖ్యమంత్రి అన్నారు. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని, తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని పేర్కొన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షించారు.

## 26న సీఎం జగన్ గుంటూరు జిల్లా పర్యటన

**ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్**

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఈ నెల 26న సీఎం వైఎస్ జగన్ గుంటూరు జిల్లా పర్యటించనున్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభిస్తారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి నల్లపాడు చేరుకుంటారు, అక్కడ లయోలా పబ్లిక్ స్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనంతరం మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.


## వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించిన జగన్



వైఎస్ఆర్ జిల్లా (ఇడుపులపాయ) సూర్య ప్రత్యేక ప్రతినిధి : మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా ఇడుపులపాయకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి రెండవ రోజు ఆదివారం ఉదయం 9.10 గంటలకు వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరుకుని దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరుకున్న జిల్లా ఇంఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, ఎంఎల్సీ రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్ బాబు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ హేమచంద్రా రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య సలహాదారు రాజోలి వీరారెడ్డి, తదితరులు దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ఆర్ కు నివాళులు అర్పించారు. అనంతరం ఇడుపులపాయ లోని డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇడుపులపాయలో ఏర్పాటు చేసిన పులివెందుల మండల ప్రజాప్రతినిధుల సమావేశానికి బయలుదేరి వెళ్లారు.

# ఇక ఏకపక్ష ఎన్నికలు

- ఓటమి ఖాయమని జగన్‌కు అర్థమైంది
- తన సినిమా అయిపోయిందని జగన్‌కు కూడా తెలుసు
- అరాచకాలు సృష్టించిన జగన్‌ను ప్రజలు క్షమించరు
- అక్రమ కేసులకు భయపడితే మరణశాసనం రాసుకున్నట్టే
- మూడు నెలల్లో ఇంటికి పోయే జగన్ రాజధానిని విశాఖకు మారుస్తాడా?
- నారా చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన పెదకూరపాడు, తణుకు, అమలాపురం, గజపతి నగరం నియోజకవర్గాల వైసిపి నేతలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో అరాచకాలు సృష్టించిన జగన్ను ప్రజలు క్షమించరని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. మన రాతలు తిరగరాసుకునే శక్తి మన చేతుల్లోనే ఉందన్నారు. రాష్ట్రంలో ఉంటే బానిసలుగా ఉండాలి, లేదంటే వదిలి పారిపోయే ఖర్మ ప్రజలకేంటని ప్రశ్నించారు. పెదకూరపాడు, తణుకు, అమలాపురం, గజపతినగరం నియోజకవర్గాల నుంచి పెద్దసంఖ్యలో వైసీపీ నేతలు, కార్యకర్తలు ఆదివారం పార్టీలో చేరారు. చంద్రబాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తన సినిమా అయిపోయిందని జగన్కు కూడా అర్థమైందన్నారు. అందుకే వైకాపా నుంచి రాజకీయ వలసలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రజలు జగన్ని మార్చాలని నిర్ణయించినప్పుడు ఇక ఎమ్మెల్యేలను బదిలీ చేసి ఏం లాభమని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధం చేయకపోతే ఓటు అడగనన్న వ్యక్తి ఇప్పుడు మహిళల భర్తలు, బిడ్డలతో ఏళ్ల తరబడి తాగించేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో పరిశ్రమలన్నీ పారిపోయాయి, ఒక్కరికీ ఉద్యోగం రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలోనే రూ.40వేల కోట్ల భూ కబ్జాలు జరిగాయని, ఆ భూ దందాలన్నీ 22ఏ నిబంధన ఉల్లంఘించే జరిగాయని ఆరోపించారు. ఓట్ల దొంగలు వచ్చి బతికున్న వారినీ చంపేస్తున్నారని దుయ్యబట్టారు. పెదకూరపాడు ఎమ్మెల్యే జగన్కు బినామీగా రెండు జిల్లాల్లో ఇసుక కొల్లగొట్టాడని ధ్వజమెత్తారు. కృష్ణా నదికి అడ్డంగా రోడ్డు వేసిన ఇసుక మాఫియా వైసీపీదని మండిపడ్డారు. ఒకప్పుడు రొయ్య మాదిరి మీసాలు మెలేసిన ఆక్వా రైతులు ఇప్పుడు పూర్తిగా చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే యజ్ఞాలు, హోమాలు పూజలు చేశానని, తన కోసం కాదని స్పష్టం చేశారు. అక్రమ కేసులకు భయపడితే మరణశాసనం రాసుకున్నట్టే అన్నారు.

**మూడు నెలల్లో ఇంటికి పోయే జగన్ రాజధానిని విశాఖకు మారుస్తాడా?**

అక్రమ కేసులకు భయపడి ప్రజలు బయటకు రాకుంటే, మీ జీవితాలకు మీరే మరణ శాసనం రాసుకున్నట్టని పిలుపునిచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు ఏకపక్షంగా జరగాలని ఆకాంక్షించారు. తాను అందరి వాడిని కానీ ఏ ఒక్కడి వాడిని కాదని, ఎక్కడ సమస్యలు ఉంటే తాను అక్కడ ఉంటానని స్పష్టం చేశారు. 40ఏళ్ల రాజకీయ అనుభవంతో కష్టపడి, ప్రజల కష్టాలు తీర్చుతానని చెప్పారు. ఓటమి భయంతోనే తెలుగుదేశం ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కాపీ కొట్టి జగన్ అమలు చేస్తానంటున్నారని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చినంత మాత్రాన నిత్యావసరాలు, అధిక బిల్లులు, ధరలు రూపేణా దోచింది తిరిగి ఇస్తాడా అని నిలదీశారు. రాబోయే మూడు నెలల్లో ఇంటికి పోయే జగన్ రాజధానిని విశాఖకు మారుస్తాడా? అని ప్రశ్నించారు. కోర్టులు చీవాట్లు పెట్టినా సిగ్గుపడట్లేదని మండిపడ్డారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు 5కోట్ల మంది ప్రజలకు జగన్మోహన్ రెడ్డికి మధ్య అని చెప్పారు. జగన్ లా విలువలు లేని రాజకీయాలు ఎవ్వరూ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రభుత్వాలు మారినా అభివృద్ధి నిరోధక చర్యలు లేవని చంద్రబాబు గుర్తుచేశారు.

**త్వరలోనే తాను ప్రజల్లోకి వస్తా :** ప్రజలందరూ వీళ్లకు బానిసలుగా ఉండాలి. లేకపోతే రాష్ట్రం వదిలి వెళ్లిపోవాలి! ఇది ప్రజాస్వామ్యమా అని అడుగుతున్నా. ఎవరైనా మాట్లాడితే వారిపై కేసులు పెట్టేస్తారా? నాకు అన్యాయం జరిగిందని ఎవరైనా అంటే వారిపై రౌడీలు వచ్చి పడిపోతారా? ఏ మాత్రం విశ్వసనీతయ లేని వ్యక్తి, ఏ మాత్రం విలువలు లేని వ్యక్తి ఈ జగన్ మోహన్ రెడ్డి అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. పెదకూరపాడు నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు ఈసారి టికెట్ ఇవ్వడంలేదని, అతడిని మార్చుతున్నారని చంద్రబాబు వెల్లడించారు. శంకరరావును తీసుకొచ్చి ఎమ్మెల్యేని చేశారని, కానీ అతడిని దొంగ ఇసుక వ్యాపారం చేయమన్నారని వివరించారు. సీఎం చెప్పినట్టే శంకర్రావు చేశాడని, కానీ, శంకర్రావు వల్ల తనకు చెడ్డపేరు వచ్చిందని, అతడిని మార్చితే తనకు మంచి పేరు వస్తుందని ఇప్పుడు మరొకరికి టికెట్ ఇస్తున్నాడని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ శంకర్రావును మార్చితే పరిస్థితులు మారవని, మార్చాల్సింది ఈ ముఖ్యమంత్రినే అని చంద్రబాబు స్పష్టం చేశారు. త్వరలోనే తాను ప్రజల్లోకి వస్తానని, రాబోయే ఐదేళ్లలో తాము ఏం చేయబోతున్నామో అందరికీ వివరిస్తామని తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని స్పష్టం చేశారు.

**అరాచకాలు చేసిన వ్యక్తి సీఎంగా పనికిరారు :** ఓటమి ఖాయమని జగన్ కు అర్థమైందని వ్యాఖ్యానించారు. ఇన్ని అరాచకాలు చేసిన వ్యక్తి సీఎంగా పనికిరారని అన్నారు. తాను 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశానని, 28 ఏళ్లుగా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నానని, అందరి ఆశీస్సులతో రాష్ట్రానికి, తెలుగుజాతికి మంచి పేరు, గౌరవం తీసుకువచ్చానే తప్ప, ఎప్పుడూ అపఖ్యాతి తీసుకురాలేదని అన్నారు. ఒక్క చాన్స్ అని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అరాచకాలమయం చేశారని మండిపడ్డారు. ఇలాంటివి చూస్తుంటే మనసు కలచివేస్తుందని, ఒక్కోసారి రాష్ట్రం పరిస్థితి తలచుకుంటే రాత్ర నిద్ర కూడా రాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క చాన్స్ ఇస్తే నాలుగు సంవత్సరాల 9 నెలల పాటు బాధపడాల్సి వచ్చిందని చంద్రబాబు వివరించారు. చివరికి దేవుడే దిక్కు అనే పరిస్థితికి వచ్చారని వ్యాఖ్యానించారు. కానీ, మన రాతను తిరగరాసే శక్తి మన చేతుల్లోనే ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఒక రైతుకు, ఒక ఆటోడ్రైవర్ కు, ఒక నిరుద్యోగికి, ఒక మహిళకు ఏమైనా ప్రయోజనం కలిగిందా అని వైసీపీ వాళ్లను అడుగుతున్నానన్నారు. రాష్ట్ర ప్రజలు బాగుండాలనే తన నివాసంలో యజ్ఞయాగాలు చేశానని చంద్రబాబు వెల్లడించారు.

## చంద్రబాబు నివాసంలో ముగిసిన చండీయాగం

- మూడు రోజుల పాటు వైభవంగా జరిగిన యాగం
- హాజరైన పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు




అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నివాసంలో మూడు రోజులుగా జరుగుతున్న చండీయాగం, సుదర్శన నారసింహ హోమం ఆదివారం ముగిశాయి. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు శతచండీ పారాయణ ఏకోత్తర వృద్ధి మహాచండీ యాగం, సుదర్శన నారసింహ హోమంలో భాగంగా పలు యజ క్రతువులు నిర్వహించారు. మధ్యాహ్నం పూర్ణాహుతి కార్యక్రమంతో యాగం ముగిసింది. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, .రాష్ట్ర ప్రజలకు అందరికీ మేలు జరగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. గుంటూరుకు చెందిన వేద పండితులు పి.శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో 40 మంది రిత్వికులు అత్యంత వైభవంగా యాగం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పార్టీ నేతలు కుటుంబ సభ్యులతో కలిసి యాగంలో పాల్గొన్నారు.

## విజయవాడ పార్లమెంట్ సీటు బీసీలకు కేటాయించాలి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలో బీసీల ఐక్యత ర్యాలీ నిర్వహించారు. బీసీల ఐక్యత ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎన్.మారేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ సీటు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ పార్లమెంటరీ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీ.సీల ఆత్మీయ సమావేశాలు, ఐక్యత ర్యాలీలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా మైలవరం పట్టణంలో బీసీల ఐక్యత ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మైలవరం నియోజక వర్గంలోని అన్ని మండలాల నుండి దాదాపు 30కి పైగా కుల సంఘాల నాయకులు యువత పెద్ద ఎత్తున హాజరవ్వటం హర్షించదగ్గ విషయమన్నారు. 1952 నుంచి 2019 వరకు 17 సార్లు పార్లమెంటుకు ఎన్నికలు జరిగితే ఒక్కసారి కూడా బీసీ వ్యక్తికి అవకాశం రాకపోవడం దురదృష్టకరమన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో 16 లక్షల ఓటర్లు ఉంటే వారిలో ఎనిమిది లక్షల పైగా బీసీలు ఉన్నారని, బీసీ అభ్యర్థికి ఎంపీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాధికారంలో 65శాతం పైగా వాటా ఇచ్చిన ఘనత వైయస్ జగన్ కు దక్కుతుందన్నారు. విజయవాడ పార్లమెంటు చరిత్రను పరిశీలించి బీసీలకు అవకాశం కల్పించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీ రాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈతాకులు జగదీష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాజులపాటి కళ్యాణి, రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, యువజన విభాగం అధ్యక్షులు దేరంగుల నాని, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేములకొండ సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి కోటేశ్వరరావు, మట్ట రవికుమార్, కందుల శివకృష్ణ, ఉయ్యూరు వెంకటేశ్వరరావు, కందుల రామకృష్ణ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 28 నుంచి చంద్రబాబు కుప్పం పర్యటన



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించనున్నారు. ఈ నెల 28, 29, 30వ తేదీల్లో చంద్రబాబు కుప్పంలో పర్యటించనున్నారు. మూడు రోజులు పాటు సొంత నియోజకవర్గంలో నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. మూడురోజులు పాటు జరిగిన యాగం ఆదివారం ముగియడంతో మధ్యాహ్నం పార్టీ కేంద్ర కార్యాలయానికి చంద్రబాబు వచ్చారు. పార్టీలో వైసీపీ నేతల చేరికల అనంతరం చంద్రబాబు హైదరాబాద్ వెళ్లారు. 25, 26, 27 తేదీల్లో హైదరాబాద్లోనే చంద్రబాబు ఉండనున్నారు. ఈ నెల 28వ తేదీన చంద్రబాబు కుప్పం వెళ్లనున్నారు.

## కార్పొరేషన్ల ముసుగులో వేలాది కోట్ల రూపాయల దోపిడీ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కార్పొరేషన్ల ముసుగులో సీఎం జగన్రెడ్డి వేలాది కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారని ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక అరాచకం రాజ్యం ఏలుతుందా అనే అంశంపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రరాజు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాన్ని ఆపలేకపోయింది. రోశయ్య ఆర్థిక మంత్రిగా ఉండగా ఎఫ్ఆర్బీఎంను దాటి వెళ్లకూడదని ఎప్పుడు చెప్పేవారు. 2005-2007 మధ్య ఏపీఎంఎస్డీసీ చైర్మన్గా కూడా నేను పనిచేశాను. కార్పొరేషన్ల ముసుగులో వేలాది కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారు. వేరే రాష్ట్రంలో అయితే కార్పొరేషన్లు వెల్ఫేర్ యాక్టివిటీలో ఉంటే ఇక్కడ మాత్రం లెండింగ్ యాక్టివిటీలో ఉన్నాయి. పదిలక్షల కోట్లు మనపై ఉన్న అప్పులు భారం. దీన్ని మోసే స్థాయిలో ఏపీ ప్రభుత్వం లేదు. కాంట్రాక్టర్లకు బిల్లింగ్ లైక్స్ అండ్ డిస్ లైక్స్తో చేస్తే ఎలా.? పాత గవర్నమెంట్ పనులకు బిల్లులు ఇవ్వను అంటే ఎలా.? 5 లక్షలు పనులకు కూడా నిబంధనల్లో కోర్టులకు వెళ్ల కూడదని రాశారు. మరి సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెట్టినందుకు ఎన్ఆర్ఐను వచ్చి రాగానే ఎందుకు జైల్లో పడేశారని గిడుగు రుద్రరాజు ప్రశ్నించారు.


## ప్రశాంత్ కిషోర్ తప్పు తెలుసుకుని బాధపడుతున్నారు

**టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి**



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : వైయస్ఆర్ సీఎం కాక ముందు ఆయన కుమారుడు జగన్ ఆర్థిక పరిస్థితి అందరికీ తెలుసని టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి విమర్శించారు. వైయస్ఆర్ సీఎం అయ్యాకే జగన్ ఎదిగారని చెప్పారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆనం వెంకట రమణారెడ్డి మాట్లాడారు. మనమంతా జగన్, షర్మిలకు వైయస్ఆర్ అంటే ఎంతో ప్రేమ అనుకుంటాం. కానీ, రాజశేఖర్ రెడ్డి చనిపోయాక ఆయన కోసం వైఎస్ కుటుంబం ఏం చేసిందని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో వైసీపీ కోసం పనిచేసిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తప్పు తెలుసుకుని ఏపీ సర్వనాశనమైందని బాధపడుతున్నారని ఆనం చెప్పారు.

## కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం తక్షణమే చేపట్టండి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కడప స్టీల్ప్లాంట్ నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్కు ఆయన లేఖ రాశారు. ప్లాంట్ నిర్మాణానికి 2019, 2023లో రెండుసార్లు భూమిపూజ చేశారని, ప్లాంట్ నిర్మించి 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని కోరారు.

**జగన్ 11 లక్షల కోట్లను అప్పు తెచ్చి ఏం చేశాడో చెప్పాలి** : జగన్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రం అప్పు 10 లక్షల కోట్లుకు చేరుతుందని ముందునుంచే చెబుతున్నామని, అయితే ఆయన దాన్ని మించి 11 లక్షల కోట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పుగా తీసుకున్నాడని వాటిని ఏం చేశాడో చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక అరాచకం రాజ్యం ఏలుతుందా అనే అంశంపై ఆదివారం రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఐఏఎస్ ఆఫీసర్లు కూడా రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని, రుణగ్రస్తం చేశారని కొందరు అంటున్నారని చెప్పారు. తాము మాత్రం అసలు అప్పు చేసిన సొమ్మును ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథడ్డి టీడీపీ కన్నా తాము తక్కువగా అప్పు చేశామని, తాము అప్పు చేసిన పైసలను సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేశామని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని రామకృష్ణ మండిపడ్డారు. అప్పు చేసిన సొమ్ము నుంచి జనాలకు రెండు లక్షల 60వేల కోట్లు పంచామని చెప్పారన్నారు. అలా అయతే ప్రకాశం జిల్లాల్లో గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడో నెంబర్ గేటు కొట్టుకుపోతే 8 కోట్లను రిపేర్లకు ఎందుకు నేటికి ఇవ్వలేదని ప్రశ్నించారు. తాజాగా మొన్న ఇంకో గేటు కూడా కొట్టుకుపోయిందని రామకృష్ణ చెప్పారు.



## కార్మికులకు అండగా సీఎం రేవంత్: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

### కార్మికులు గడియారం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలి : ఎమ్మెల్యే వివేక్

తెలంగాణ బ్యూరో్రప్రతినిధి : సింగరేణి కార్మికులకు అండగా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి తెలిపారు. ఆదివారం నాడు మందమర్రి కార్యాలయంలో కార్మిక సంఘం ముఖ్య నాయకులతో గుర్తింపు సంఘం ఎన్నికలపై సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, అధ్యక్షుడు జనక్ ప్రసాద్ ఉన్నారు. ఈ సమావేశంలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో అనుసరిం చాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో ఉన్నప్పుడు మా నాన్న కాకా వెంకటస్వామి ప్రధాని పీవీ నరసింహారావుతో మాట్లాడి లక్ష ఇరవై ఐదు వేల మంది కార్మికుల జీవితాలను కాపాడారు. కార్మికులకు, ఉద్యోగులకు పెన్షన్‌ని కాకా వెంకటస్వామి కల్పించారు. కోట్లదిమందికి మన దేశం పెన్షన్ ఎలా ఇస్తున్నా రని ఇతర దేశాలు స్టడీ చేస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ, టీబీజీకేఎస్ యూని యన్‌పై ఉన్న వ్యతిరేకతను కార్మికులు అసెంబ్లీ ఎన్నికల్లో చూపించారన్నారు. సింగరేణి ఏరియాలో ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను గెలిపించకుండా కార్మికులు చెంపదెబ్బ కొట్టారని చెప్పారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేయమని రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్త గనులు తీసుకొచ్చి ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు కొత్త క్వార్టర్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల లాగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సింగరేణి సంస్థ విషయాల్లో అనవసరంగా జోక్యం చేసుకోరు. కార్మికులకు యాజమాన్యం నుంచి ఇబ్బందులు వస్తే పోరాటం చేస్తాం. సీఎం రేవంత్ రెడ్డి తనకు ఫోన్ చేశారని కార్మికుల పక్షాన సీఎం ఉన్నారని చెప్పారు. 27వ తేదీన కార్మికులు గడియారం గుర్తుకి ఓటు వేసి ఐఎన్టీయూసీని గెలిపించాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

# తెలంగాణ స్వేచ్ఛను హరిస్తే సహించం

**● 6 గ్యారంటీల అమలుకోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు జోడెద్దుల్లా పని చేయాలి ● సమన్వయం లేకపోతే టార్గెట్ రీచ్ కాలేం ● ఏ నిర్ణయం తీసుకున్న క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రజాప్రతినిధులు, కలెక్టర్లదే ● ప్రజా పాలన పేరుతో గ్రామసభను నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి ● నిస్సహాయులకు అండగా ఉండి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి ● జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: తెలంగాణ స్వేచ్ఛను హరిస్తే సహించమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం నాడు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 6 గ్యారంటీలో అమలు కావాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు జోడెద్దు ల్లాగా పని చేయాలి. అధికారులకు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు సమన్వయం లేకపోతే టార్గెట్ రీచ్ కాలేం. సచివాలయంలో ఏ నిర్ణయం తీసుకున్న క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రజాప్రతినిధులు కలెక్టర్లదే. ప్రజా పాలన పేరుతో గ్రామసభను నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి. నిస్సహాయులకు ప్రభుత్వం అండగా ఉండి సహాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ భేటీకి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవీ గుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



**రంగుల గోడలు చూపించి అభివృద్ధి అని మభ్యపెట్టొద్దు :** అభివృద్ధి అంటే అద్దాలమేడలు రంగుల గోడలు కాదని.. కుల గోడలు చూపించి అభివృద్ధి అని చూపించే ప్రజలను మభ్యపెట్టొద్దు. అట్టడుగు వర్గంలో ఉన్న పేదవాడికి చివరి వరసలో ఉన్న వారికి కూడా సంక్షేమం అందించే బాధ్యత అధికారులది. అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు పోలీసు లకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం. కబ్జాదారులు, రక్ష సరఫరాదారులపై కఠినంగా వ్యవహరించాలి. భూ కబ్జా అనే పదం ఈ రాష్ట్రంలో వినిపించ కూడదు. బుక్ మై షో సన్ బర్న్ నిర్వహణపైన పోలీసులు నిఘా పెట్టి అసలు విషయం తేల్చాలి. కొన్ని ఈవెంట్స్ భవిష్యత్తు తరాలకు ఇబ్బంది కలిగేలాగా నిర్వహిస్తున్నాయి వాటిపైన చర్యలు తీసుకోవాలి. సన్ బర్న్ ఈవెంట్స్‌ను మహారాష్ట్ర కర్ణాటక ప్రభుత్వాలు నిషేధించాలి. వీటి వెనకాల ఎవ్వరు ఉన్న వదిలిపెట్టొద్దు. గంజాయిపై కఠినంగా పోలీసులు వ్యవహరించాలి సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెంచాలి. గంజాయి విస్తరణ కాలేజీలో చేరింది. పోలీసులు వీటిపై చర్యలు తీసుకోవాలి. నకిలీ విత్తనాలు సరఫరాపై నిఘా పెట్టాలి. నిబంధనలో అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలి. నకిలీ విత్తనాలను కొన్ని కార్పొరేట్ వ్యవస్థలే అమ్ముతున్నాయి ఇలాంటి వాళ్లను లిస్టు తయారుచేసి ఉక్కు పాదం మోపాలి అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

**శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులకు ఫుల్ పవర్ :** మాది ఫ్రెండ్లీ గవర్నమెంట్ ప్రజలచేత ఫ్రెండ్లీగా ఉన్నంతవరకే ఫ్రెండ్లీ గవర్నమెంట్. అధికారులు సంక్షేమం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అధికారులు ప్రజల మనస్సును గెలిచి మంచి పేరు తెచ్చుకోవాలి. అధికారులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎక్కడైనా పని చేయగలను అనే ఆలోచనలో ఉండాలి. అధికారులకు మానవీయ కోణం ఉండాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది అమరులయ్యారు. తెలంగాణ డీఎన్ఏ స్వేచ్ఛను హరిస్తే సహించదు. ప్రజల స్వేచ్ఛను హరిస్తే ఎంతటి వారైనా ఇంటికి పోవాల్సిందే. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం కలిగేలా మనందరం కలిసి పని చేద్దాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులకు ఫుల్ పవర్ ఇస్తున్నాం. అక్రమార్కులకు అవినీతి పరులను భూ కబ్జా దారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఊపేక్షించం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం :** గ్రామ సభలను జిల్లాల్లో మంత్రులు, ప్రతి సెగ్మెంట్లో స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షించాలి. గ్రామ సభల్లో ప్రభుత్వ సందేశాన్ని ప్రజలకు అర్థం అయ్యేలాగా వినిపించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించడమే మా లక్ష్యం. 6 గ్యారంటీలు అమలుకు మీరే మా సారథులు. పనిచేయడానికి ఇబ్బందికరమైన అధికారులు ఎవరైనా ఉంటే సీఎస్ డీజీపీకి చెప్పి తమ బాధ్యతలనుంచి తప్పుకోవచ్చు. బాధ్యత తీసుకున్న ప్రతి అధికారి తమ బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాల్సిందే. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి గ్రామ సభలపై సమీక్షలు ఉంటాయి. ప్రభుత్వం చాలా ఓపెన్ మైండ్‌తో ఉంది. అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు కూడా ప్రభుత్వం తీసుకుం టుంది. ఎస్ఆర్ శంకర్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క అధికారి విధులను నిర్వర్తించాలి అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

**● 6 గ్యారెంటీలకు 28 నుంచి దరఖాస్తులకు ఆహ్వానం ● ధరణిపై స్పష్టమైన ఆధారాలతో త్వరలోనే మీ ముందుకు వస్తాం ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: ధరణి పై స్పష్టమైన ఆధారాలతో త్వరలోనే మీ ముందుకు వస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం నాడు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాల యంలో జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమావేశం అయ్యారు.. ఈ సమావేశానికి సంబంధించి పలు వివరాలను మీడియాకు మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రజా పాలనను తీసుకొచ్చారు. ప్రజా పాలన పేరుతో డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీవరకు కార్యక్రమం జరుగుతుంది. టీమ్స్‌గా ఏర్పడి రెండు సెషన్స్‌గా సభలను నిర్వహిస్తాం. ఆరు గ్యారెంటీలకు సంబంధించి గ్రామ సభకు డిసెంబర్ 28వ తేదీలోపే విధివిధానాలు చేరుతాయి. 6 గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు ప్రజలు చేసుకోవాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీ పథకాలు అమలు జరుగుతాయి. తక్కువ సమయం ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గతంలో వెబ్‌సైట్ పెట్టీ ఇన్ టైంలో అప్లై చేసుకున్న వారికే అవకాశం అన్నట్లు మేము అనము. గతంలో కలెక్టర్ల సమావేశం అంటే వన్‌సైడ్‌గా ఉండేది అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## దీపాదాస్ మున్షీకి స్వాగతం : సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: తెలంగాణకి కొత్త ఏఐసీసీ ఇంఛార్జిగా నియమితులైన దీపాదాస్ మున్షీని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామంటూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. అంకితభావం, నిబద్ధతలతో తెలంగాణాలో పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే తెలంగాణలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేసినందుకు, పార్టీని గైడ్ చేసినందుకు గత ఏఐసీసీ ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రేకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. కొత్త బాధ్యతలు చేపట్టినందుకు ఠాక్రేకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా సార్వత్రిక ఎన్నికలకు వేగంగా సమాయత్తమవుతున్న కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా భారీ మార్పులను చేపట్టింది. 12 మంది ప్రధాన కార్యదర్శులతో పాటు 11 రాష్ట్రాలకు ఇన్‌చార్జిలను నియమించింది. వివిధ రాష్ట్రాలకు పార్టీ ఇన్‌చార్జులను మార్చింది. ఇందులో భాగంగా.. ఇప్పటి దాకా పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా ఉన్న మాణిక్‌రావ్ ఠాక్రేను మార్చింది. పార్టీ కేరళ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి అదనంగా తెలంగాణ బాధ్యతలు అప్పగించింది. ఠాక్రేను గోవా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమించింది. ఇప్పటి దాకా గోవా బాధ్యతలు చూస్తున్న మాణిక్కం ఠాగూర్‌కు ఏపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించింది. నిజానికి, తెలంగాణకు అదనవు ఇన్‌చార్జిగా నియమితులైన దీపాదాస్ మున్షీ.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించారు. ఎన్నికలకు సంబంధించి ఏఐసీసీ ముఖ్య పరిశీలకురాలిగా వచ్చిన ఆమె.. అసంతృప్తులను బుజ్జగించడం, అలిగిన నేతలకు తగిన హామీలు ఇవ్వడం వంటివి చేశారు. ఫలితంగా ఆమెకు ఇక్కడి పరిణామాలన్నింటిపైనా అవగాహన ఉంది. ఈ నేపథ్యంలోనే ఆమెకు అదనవు బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సాధారణ మార్పుల్లో భాగంగా ఠాక్రేను గోవాకు పంపిన అధిష్ఠానం.. తెలంగాణకు పూర్తిస్థాయి ఇన్‌చార్జిని నియమించే వరకూ అదనవు బాధ్యతలను దీపాదాస్ మున్షీకి అప్పగించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షునిగానూ కొనసాగుతున్నారు. పార్లమెంటు ఎన్నికలయ్యే వరకూ ఆయననే టీపీసీసీ అధ్యక్షుడిగానూ కొనసాగించనున్నట్లూ చెబుతున్నారు. టీపీసీసీకి కొత్త అధ్యక్షుడి నియామకం జరిగే వరకూ దీపాదాస్ మున్షీనే అదనవు బాధ్యతల్లో కొనసాగుతారని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి

# టీఆర్ఎస్ స్వేద పత్రం విడుదల

**● ప్రజల వద్దకు పాలన తెచ్చింది కేసీఆర్ కాదా? ● తెలంగాణలో ప్రజల్లో నిండిన ఆత్మస్థైర్యానికి ఎలా వెలకడుతురు? ● 2014లో భూముల విలువ రూ.50వేలు నేడు రూ.5 లక్షలు ● ఆ రోజు రూ.5లక్షలు ఉంటే.. ఇవాళ రూ.25లక్షలు అయ్యింది ● ఇది వాస్తవం కాదా? రాష్ట్రంలో పెరిగిన సంపదకు కేసీఆర్ ప్రభుత్వం కారణం కాదా? ● శ్వేత పత్రాలు అని హడావుడి చేసి సభను వాయిదా వేసుకుని పారి పోయారు ● తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్**



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: బీఆర్ఆర్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం ఉదయం తెలంగాణ భవన్‌లో స్వేద పత్రం విడుదల చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో సృష్టించిన సంపదపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తోందని మండిపడ్డారు. శ్వేత పత్రాలు అని హడావుడి చేసి సభను వాయిదా వేసుకుని పారి పోయారని విమర్శించారు. గతంలో ఏం జరిగిందో చెప్పవలసిన భాధ్యత తమపై ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు, ఉద్యోగులు చెమటోడ్చి చేసిన కృషి ప్రజలకు తెలియాలన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు జరిగిన ప్రగతి ప్రస్థానం వివరించాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో ప్రజల్లో నిండిన ఆత్మస్థయిర్యానికి ఎలా వెలకడుతరు? ఇవాళ తెలంగాణలో మీరు వదిలిపోయిన నాడు 2014లో భూముల విలువ రూ.50వేలు ఉంటే.. ఇవాళ రూ.5లక్షలు అయ్యింది. ఆ రోజు రూ.5లక్షలు ఉంటే.. ఇవాళ రూ.25లక్షలు అయ్యింది. ఇది వాస్తవం కాదా? రాష్ట్రంలో పెరిగిన సంపదకు కేసీఆర్ ప్రభుత్వం కారణం కాదా? ఆలోచించాలి అని కేటీఆర్ అన్నారు. స్వేదపత్రం పరవర్ పాయింట్ ప్రజంటేషన్ను ఆదివారం తెలంగాణ భవన్లో ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో వ్యక్తిగత సామాజిక భరోసాకు పెద్దపీట వేశాం. ఆ పెరిగిన ఆత్మస్థయిర్యానికి ఎట్ల వెలగడుతరు? పేదింటి ఆడబిడ్డ మొహంలో కల్యాణలక్ష్మి ద్వారా వచ్చిన చిరునవ్వుకు ఎలా వెల కడుతరు? రాష్ట్రం నలుమూలల రేట్లు పెరిగిన భూములకు ఎలా వెలకడుతరు? ఫ్లోరోసిస్కు పాతరవేయడం ద్వారా వచ్చిన స్థయిర్యాన్ని.. ఆ తల్లి నేను నా పిల్లలకు విషయం తాగిస్తలేను.. మంచినీళ్లు తాగిస్తున్న అనే ఒక ఆత్మస్థయిర్యానికి ఎలా వెల కడుతరు? అని ప్రశ్నించారు. ప్రతి భూగర్భజలాలకు ఎలా వెల కడుతరు? పెరిగిన పచ్చదానికి, శాంతిభద్రతల పరిరక్షణతో పెరిగిన నమ్మకానికి ఎలా వెల కడుతారు? ఇవాళ ప్రజావాణి అని మాట్లాడుతున్నరు. పది జిల్లాలు అప్పగిస్తే 33 జిల్లాలు చేసి.. 33 మంది కలెక్టర్లను ప్రజల వద్దకు తీసుకువచ్చి.. పరిపాలన చేరువ చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా? మా కరీంనగర్ జిల్లా ను ఊదాహరణగా తీసుకుంటే.. ఎక్కడి మంథని.. మహదేవ్పూర్.. ఎక్కడికి కరీంనగర్ ? అక్కడికి వెళ్లే అవసరం లేకుండా పెద్దపల్లికి తెచ్చింది కేసీఆర్ కాదా? గంభీరావుపేట నుంచి కరీంనగర్కు పోయే దుస్థితి నుంచి, అలంపూర్ నుంచి మహబూబ్నగర్కు వెళ్లే దుస్థితి నుంచి ఇవాళ సిరిసిల్ల, గద్వాలను జిల్లా చేసింది కేసీఆర్ కాదా? ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కడో చెన్నూరు.. ఎక్కడో కాగజ్నగర్. మూల నుంచి ఆదిలాబాద్కు వెళ్లాలి. అదిలాబాద్లో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా, ఒక వైపు మంచిర్యాల, నిర్మల్ జిల్లా చేసింది కేసీఆర్ కాదా? ప్రజల వద్దకు పాలన తెచ్చింది కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. పెట్టుబడులకు స్వర్గధామం చేశాం.. రాష్ట్రానికి ఆదాయం పెంచాం. విద్యను, భవిష్యత్తు నిర్మాణం చేశాం. మా దృాఎష్టిలో ఆస్తులు అంటే.. నిర్మాణాలు కాదు.. ప్రజల్లో పెరిగిన జీవన ప్రమాణాలు. ఆస్తులు అంటే పెరిగిన రాష్ట్ర ప్రతిష్ఠ.. ప్రతి కుటుంబంలో పెరిగిన ఆత్మవిశ్వాసం. స్వల్పకాలంలోనే రాష్ట్ర సమగ్ర అభివృాఎద్ధి సాధించాం. ఇదే మేం సాధించిన అతిపెద్ద విజయంగా భావిస్తున్నా. ఈ ప్రభుత్వానికి నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే. పెట్టిన ఖర్చు కంటే.. పెరిగిన సంపద పదులరెట్లు పెరిగింది. సాగునీరు, గ్రామాల అభివృాఎద్ధితో భూముల విలువ పెరిగింది. 1.50కోట్ల ఎకరాల పట్టాభూమి విలువై కనీసం ఐదురెట్లు పెరిగింది. వాళ్లు 6లక్షల కోట్లు అప్పు చేశామంటు న్నారు.. కానీ 50లక్షల సంపదను సృష్టించాం. దేశమంతా తెలంగాణ వైపు చూస్తున్నది. పాలన చేతగాక శ్వేతపత్రం పేరుతో చేతులెత్తిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రైతాంగం, ప్రజల తరఫున స్వేదపత్రం విడుదల చేస్తున్న సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న. పొలాల నన్నీ హలాల దున్నీ.. ఇలాతలంలో హేమం పిండగ.. జగానికంతా సౌఖ్యం నిండగ.. విరామ మెరుగక పరిశ్రమించే.. బలం ధరిత్రికి బలి కావించే.. కర్షక వీరుల కాయం నిండా కాలువకట్టే ఘర్మజలానికి.. ఘర్మజలానికి, ధర్మజలానికి, ఘర్మజలానికి ఖరీదు లేదోయ్ అని శ్రీశ్రీ చెప్పారు. తెలంగాణ అనేది మన సమష్టి సంపద. ఒక ప్రభుత్వం, పార్టీది, వ్యక్తి కాదు. నాలుగు కోట్ల సమష్టి సంపద. దీన్ని ఎవరూ గౌరవ పరిచే ప్రయత్నం చేసినా సహించం. తెలంగాణ అనే టార్చ్బేరర్.. దీప స్తంభంగా మారిన తెలంగాణను ఆరిపోనివ్వం.. ఆగిపోనివ్వం. ప్రజల పక్షాన నిలబడతాం.. పోరాడుతాం అని స్పష్టం చేశారు

## మైనారిటీల రక్షణ, సంక్షేమానికి భరోసా

**● క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు ● కార్డినల్ పూల్ అంథోని నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన ఉత్తమ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని అన్ని మైనారిటీ వర్గాల అభివృాఎద్ధి మరియు సంక్షేమం కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నొక్కిచెప్పారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా తనకు, క్రైస్తవ సమాజానికి శుభాకాంక్షలు తెలిపేందుకు ఆదివారం ఇక్కడ దక్షిణ భారతదేశంలోని క్యాథలిక్ క్రిస్టియన్ కమ్యూనిటీ అధినేత కార్డినల్ పూలా ఆంథోనీని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన లౌకిక స్వభావాన్ని నొక్కిచెప్పారు, అన్ని వర్గాలకు, ముఖ్యంగా మైనారిటీలకు సమాన అవకాశాలు కల్పించడానికి అంకితభావంతో ఉన్నామని అన్ని వర్గాలకు న్యాయంగా వ్యవహరించడంలో కాంగ్రెస్ పార్టీ చారిత్రక రికార్డును ఎత్తి చూపారు. మరియు క్రైస్తవులు మరియు ఇతర మైనారిటీలకు వారి హక్కులు, ఆస్తులు మరియు మత పరమైన స్వేచ్ఛకు రక్షణ మరియు భద్రత కల్పించబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో మైనారిటీలకు, ముఖ్యంగా క్రిస్టియన్ వర్గాలకు ఇచ్చిన నిర్దిష్ట వాగ్దానాలను నెరవేర్చాలని నొక్కిచెప్పిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కేంద్రంలోని బిజెపి నేతృాఎత్వంలోని ప్రభుత్వం మైనారిటీలలో అభద్రతా భావాన్ని పెంపొందిస్తోందని విమర్శించారు. పాస్టర్లపై దాడులు వంటి ఘటనలను ఉదహరిస్తూ బీజేపీ సత్వర చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వేషం మరియు మతపరమైన వివక్షకు సంబంధించిన సంఘటనల పట్ల జీరో–టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తుందని, అన్ని వర్గాల సంపూర్ణ రక్షణ, సంక్షేమానికి భరోసా ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సమాజానికి మంత్రి తన శుభాకాంక్షలను తెలియజేశారు.

## ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జ్ మంత్రులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాలనను స్పీడ్ పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లాలకు పలువురు మంత్రులను ఇన్చార్జ్ లు గా నియమించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి –కరీంనగర్ జిల్లా నామినేషన్ ఆఫ్ మెంబర్ కౌన్సిల్ సభ్యునిగా నియమించగా దామోదర రాజనరసింహ– మహబుబ్ నగర్, కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి–ఖమ్మం జిల్లాకు నియమించారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు– రంగారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి– వరంగల్ నియమితులయ్యారు. పొన్నం ప్రభాకర్– హైదరాబాద్ జిల్లాకు కొండ సురేఖ–మెదక్ నియమించారు. సీతక్క– అధిలా బాద్ నియమితులు కాగా తుమ్మల నాగేశ్వర్ రావు–నల్గొండ నియమించారు. జూపల్లి కృా ఎష్టారావు– నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు నియమించారు. మంత్రులను పలు ఉమ్మడి జిల్లాలకు నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## అధికారుల అలసత్వాన్ని సహించం



### కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పారదర్శకంగా, జవాబు దారీగా ప్రజలకు సేవలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు అనుగుణంగా అధికారుల పనితీరు ఉండాలే తప్పా విధుల్లో,అలసత్వం వహిస్తే సహించమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు, ప్రభుత్వ ఉద్దేశాలపై దశా దిశా నిర్దేశం చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో ప్రజా పాలన అందించే లక్ష్యంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో అధికారులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

# శ్వేతపత్రం విడుదల చేసిన రేవంత్ ప్రభుత్వం

**● ఇప్పటికే దీనిపై శాసనసభలో చర్చ జరిగిన వైనం ● సాగునీటి మీద కూడా శ్వేతపత్రం రిలీజ్‌కి ప్రభుత్వం రెడీ ● కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోయిందంటూ బీఆర్ఎస్ ఎద్దేవా ● బీఆర్ఎస్ ట్రాప్‌లో ప్రభుత్వం పడిందంటూ చర్చోప చర్చలు**





తెలంగాణ బ్యూరో్రప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి అధికార బీఆర్ఎస్ ను ఓడించి, కాంగ్రెస్ గద్దెనెక్కింది. కొత్త ప్రభుత్వం కదా కొన్ని రోజులు వేచి చూద్దామని బీఆర్ఎస్ కూడా అనుకుంది. కానీ కాంగ్రెస్ చేజేతులారా తనకు తానే నష్టం చేసుకుంటుందనే చెప్పాలి. శ్వేతపత్రం అంటూ శాసనసభలో చర్చను నిర్వహించిన కాంగ్రెస్.. బీఆర్ఎస్ ఫేవర్ చేసిందనే టాక్ వినిపిస్తోంది. ఈ శ్వేతపత్రంతో బీఆర్ఎస్ కు కాంగ్రెసే ఆయుధం ఇచ్చినట్లు పరిస్థితి కనిపిస్తోంది. చివరకు సాగునీటి మీద కూడా శ్వేతపత్రం రిలీజ్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ముందే సభను నిరవధిక వాయిదా వేయడంతో ఆ పార్టీ ప్రభుత్వం పారిపోయిందంటూ బీఆర్ఎస్ ఎద్దేవా చేస్తోంది. సీఎంగా రేవంత్ రెడ్డి ఆలోచిస్తూ, ఆచితూచి సాగుతున్నారనే అభిప్రాయాలు కలిగాయి. కానీ ఇప్పుడు ఈ శ్వేతపత్రం ఐడియా ఎవరిదో కానీ రేవంత్ పై, కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద పడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన గురించి వాస్తవాలను ప్రజలు ముందు పెట్టాల్సిన అవసరం ఉంది. అలాగే ఆ పదేళ్లలో అప్పులు, ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ, వివిధ రంగాల్లో తాజా పరిస్థితిని వెల్లడించాలని కాంగ్రెస్ చూసింది. ఇది మంచి ఆలోచనే. కానీ శ్వేతపత్రం అంటూ సభలో చర్చ పెట్టడం మాత్రం కాంగ్రెస్ కే ఎదురు దెబ్బ అని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ చర్చలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూకుడుగా వ్యవహరించారు. కాంగ్రెస్ పై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఇలా అనిపించుకునే అవకాశం ఇచ్చింది కాంగ్రెసే. కొత్త ప్రభుత్వం తన పని తాను చేసుకోకుండా శ్వేతపత్రం అంటూ బీఆర్ఎస్ ట్రాప్లో పడిందని అంటున్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడంలో చేతకానితనంతోనే ఇప్పుడు శ్వేతపత్రం అంటూ కాంగ్రెస్ నాటకాలు ఆడుతుందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఇప్పటికే రెండు హామీలను కాంగ్రెస్ అమలు చేస్తోంది. మిగతా వాటిని కూడా త్వరలోనే అమలు చేసేందుకు కసరత్తులు చేస్తోంది. కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందని ఇప్పుడు లెక్కలు చూపి కాంగ్రెస్ దాటేసే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ అంటోంది. అయితే కాంగ్రెస్ పై విమర్శలు చేసేలా, గ్యారెంటీల అమలు సందిగ్ధంలో పడేలా చేసుకుంది ముమ్మాటికి ఆ పార్టీ ప్రభుత్వమే అని చెప్పాలి. మరి రాబోయే రోజుల్లోనైనా ఇలాంటి బెడిసికొట్టే ఆలోచనలు చేయకుండా కాంగ్రెస్ ఉంటుందమో చూడాలి.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 25 డిసెంబర్ 2023
suryaeditpage@gmail.com

## ఎందరో సౌందర్యవతులు



ఎందరో సౌందర్యవతులు
ఎందరో అందాల రాణులు
ఇంకెదరో సుకుమార కన్యకలు
పెదవుల్లో పూచిన మందారాలు
కళ్లలో మధుకలశాలు
నా కనులు అన్వేషిస్తూ...
ఎవరి కోసమో ఎదురు చూస్తూ...
కొందరు వయ్యారంతో
మతిపోగొడుతున్నారు
కొందరు నల్లటి కురుల మాయాజాలంలో
పడేస్తున్నారు
వారి చురుకైన కంటిచూపుతో
కదలనీకుండా కట్టడి చేస్తున్నారు
నా మనసు ఎవరికోసమో
ఎదురుచూస్తూ..
నా ఊహల్లో ఉన్న వయ్యారి
ఎపుడు నా మనసుకు సమీపంగా
నా ఆలోచనలలో సజీవంగా
నా హృదయాన్ని వశం చేసుకున్న
స్వప్న సుందరిని ఎలా గుర్తు పట్టగలను
ఇంతమందిలో ఎలా ఎవరని వెతకను
నా చూపు ఎవరికోసమో చుట్టూ
సంచరిస్తూ..
ఆమె నా ముందు నిలుస్తుందని
ఆశిస్తూ....
నా కవితను అమరం చేయాలని
ఎదురుచూస్తూ....

**అరుణ డేనియల్**
**9000606889**


## ఆమె నవ్వుల్లో...



ఆ కన్నుల్లో ఎన్నెన్ని వెన్నెల దీపాలో
ఆ నవ్వుల్లో ఎన్నెన్ని మువ్వల రాగాలో
ఆ వీనుల్లో ఎన్నెన్ని వీణా నాదాలో
ఆ కురుల్లో ఎన్నెన్ని కరి మబ్బు అబ్బుర
సోయగాలో
ఆ మోములో ఎన్నెన్ని మైమరపించే
మనోహర గీతాలో
ఆ మేనువంపుల్లో ఎన్నెన్ని హంపీ
శిల్పసోయగాలో
ఆ కోమల కరముల్లో ఎన్నెన్ని అమృత
ధారలో
ఆ నున్నని బుగ్గల్లో ఎన్నెన్ని అరవిరిసిన
మందార మొగ్గలో
ఆ కాటుక కనుల్లో ఎన్నెన్ని మధుర
స్వప్నాలో
ఆ చక్కని చెక్కిళ్లలో ఎన్నెన్ని తడి ఆరని
ముద్దుల ముద్రలో
ఆ అరవిరిసిన అధరాలలో దోబూచులాడే
ఎన్నెన్ని మధురాలో
ఆ దరహాస చంద్రికల్లో ఎన్నెన్ని మధురోహల
మధుమాసాలో
ఆ మదిలోయల్లో ఎన్నెన్ని దాగిన మనోజ్ఞ
చిత్ర రాజాలో
ఆ గాజుల్లో ఎన్ని మృదు మంజుల మోజుల
గానాలో
ఆమె నుదుట ఎన్నెన్ని తూరుపు సిందూరాలో
ఆమె ఎదుట ఎన్నెన్ని కర్పూర నీరాజనాలో
ఆమెలో ఎన్నెన్ని అందాల ఆమని
సుమగంధాలో
ఆమె చిరునవ్వుల పువ్వుల దారుల్లో ఎన్నెన్ని
హరివిల్లు సౌందర్యాలో
ఆమె వలపు వాకిళ్లలో ఎన్నెన్ని నవ వసంత
కోకిల స్వాగత సౌరభాలో
ఆమె తలపు లోగిళ్లలో నడయాడే ఎన్నెన్ని
తీయని తేనెల జలపాతాలో
ఆమె మాటల తోటల్లో ఎన్నెన్ని తియ్యని
తేటలో
ఆమె నడకల్లో ఎన్నెన్ని రమణీయ రాజహంస
హొయల్లో
ఆమె రస రమ్య రాకల్లో ఎన్నెన్ని కమనీయ
ఏరువాకల్లో
ఆమె జీవన పయనంలో ఎన్నెన్ని మలుపుల
మధురిమలో...

**గుండాల నరేంద్ర బాబు**
**9493235992**

## వేమన పద్య పోటీలు



బతెలుగు భాషా, సమాజాల వికాసానికి జీవం పోసిన వేమన శతకపద్యాలను వంద విద్యాసంస్థలలో పోటీలను వేమన ఫౌండేషన్, అనంతపురము నిర్వహిస్తుంది. ఆయా పాఠశాలలకు ప్రశంసాపత్రాలు, వేమన పుస్తకాలు, పతకాలను అందచేస్తాము. ఆసక్తి ఉన్న విద్యాసంస్థలు 9963917187 నెంబర్ ను సంప్రదించి 'డిసెంబరు 26' వ తేది లోగా నమోదు చేసుకోగలరు.


**వేమన ఫౌండేషన్,**
**అనంతపురము.**

# ప్రాచీన సంస్కృతి, మహోన్నత నాగరికత, విలక్షణ సాంప్రదాయాల భారతజాతి



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-4



'భారత జాతికి ప్రాచీన సంస్కృతి, మహోన్నత నాగరికత, విలక్షణ సాంప్రదాయం, కాలానికి అందని చరిత్ర, అపార సాహిత్యం, అనంత కళలు వున్నాయి. అందువల్ల భారత జాతి హిమదున్నతమై గర్వించాలి. భారత దేశాన్ని పాలించిన ఆంగ్లేయ ప్రభువులు (ఆంగ్లేయ ప్రజలు కాదు) భారత సంప్రదాయ సంస్కృతులకు ఎనలేని ద్రోహం చేసినారు. ఉదాహరణకు అనంత చరిత్రగల మన భారతజాతిని చరిత్రహీనులైన ఆంగ్లేయులు మనకు నీటిని గురించి, నీటి వాడకము గురించి తెలియదని హాస్యాస్పదంగా అన్నారు. దానికి స్పందనగా, అవును మహాప్రభూ, తెలియదు. మీరు ఆదేశించండి మేము ఆచరిస్తామని అన్నామే కాని, కాలం యొక్క సుదీర్ఘ హస్తాలకు వేదాలందే నీటిని గురించి వివరించబడి వున్నదని మనం అనలేదు. జీవనానికి నీరే ఆధారం అన్న ఋగ్వేదం "ఆపత్సు సర్వేభేషజేః" అన్నది. నీటిలోనే సర్వ వైద్యాలున్నవి అని దీనర్థం. మన ఆరోగ్యం నీటివాడకం మీద ఆధారపడి ఉన్నదన్న పాశ్చాత్య వైద్య విధానం దీనిని కొత్తగా కనుగొన్నదా? అంటే, మన మాటలే మనకు చెప్పి మనల్ని వంచించడం కాదా! మనం వంచకులకు స్వచ్ఛందంగా బానిసలం అయినామనడం నిత్యసత్యంకాదా!'

'వేదం మానవ జీవితామృతం. వేదమే నరపశువును మానవుడిగా మార్చినది. అతనికి బందాలు, అను బందాలు, సంబందాలు నేర్పినది. వేదంలో "దంతావ్ ధావయేత్ ప్రాతః పలాశవట పిప్పలైః" అని ఉంది. దీనర్థం: ఉదయమే దంత ధావము చేయవలెనని. దానికొరకు మోదుగు, మర్రి, రావిని వాడవలెనని అని దాని అర్థం. వేదమే మానవుడికి సకలం నేర్పినదని దీని భావం. ఇది వాస్తవం. వేదాన్ని సంహితం చేసే సమయంలో స్థిరపడిన ఆచార సంబంధ మంత్రాలను తొలగించి ఉండవచ్చు. మానవ జీవితానికి సంఘం తప్పనిసరి'.

'మానవ సంబంధాలు అన్నిటికీ ప్రధానమైనవి. మానవ సంబంధాలలో లైంగిక సంబంధం ప్రధాన పాత్ర వహిస్తుంది. ఈ సంబంధం వల్లే సంతానం, కుటుంబం, రక్తసంబందాలు ఏర్పడుతున్నాయి. సమాజపు సౌదానికి కుటుంబం పునాది లాంటిది. కుటుంబం ఎంత పటిష్టమైతే సమాజం అంతే బలవత్తరమవుతుంది. కుటుంబానికి మూలం స్త్రీ, పురుషుల లైంగిక సంబంధం. ఇదే ప్రేమలకు, అభిమానాలకు, అనుబంధాలకు కారణమైతున్నది. మానవ జీవితం ఈ అనుబంధాలతోనే మధురమై వుంటుంది.'

'నేటి మన మానవ సంబందాలు అనాదిగా జరుగుతున్ననిరంతర సాంఘిక, అధ్యయన, ఆచరణ ఫలితాలు. ఇంతటి మహోత్తరమైన మానవ చరిత్రలో మానవ లైంగిక సంబంధాలు నియంత్రించడంలో మేధావులు చాలా వరకు కృతకృత్యులైనారని అనాలి. ఎంతటి రాక్షసుడైనా తల్లిని, చెల్లెను, అక్కను ఆశించడు. ఇది రాజకీయ బలప్రయోగం అవసరంలేని స్వచ్ఛంద చెలియలికట్ట! మానవ పరిశ్రమ ఈ చెలియలికట్టను, ఆర్థిక, రాజకీయ రంగాలలో నిర్మించలేకపోయింది! అదే సాధ్యమైతే మానవజాతి ఒక నిర్మల మానవతా సామ్రాజ్యాన్ని నిర్మించుకోవచ్చు. ఇప్పటికి అది మృగ తృష్ణయే అనాలి!'.

'స్త్రీ పురుష లైంగిక సంబంధాలు సంతానానికి కారణమవుతున్నాయి. సంతానమే సమాజపు కొనసాగింపు. శారీరక, మానసిక, ఆరోగ్య సంతానమే సమాజానికి ఆధారం. అందువల్లనే స్త్రీ, పురుష సంబంధాలను కఠినంగా నియంత్రించాల్సి ఉన్నది. ఒకే రక్తానికి కలిగిన సంతానానికి బుద్ధి కుశలత లోపించుననే విషయం నిర్దిష్టమైనప్పుడు ఏక గర్భజాతుల లైంగిక సంబంధం నిషేధించ బడినది'.

'ఆత్మజ్ఞానాన్ని కేవలం భారతీయులు మాత్రమే సాధించినారు. పాశ్చాత్యులు దీనిని అర్థం చేసుకోవడానికి, తెలుసుకోవడానికి, పూర్తిగా అవగాహన చేసుకోవడానికి యుగాలు పడుతుంది. ఎందుకంటే, వారికి ఈ విషయంలో ఇంకా కనీసం అక్షరాభ్యాసం కూడా కాలేదు. ఆత్మకు దేహం వస్త్రం లాంటిది. మనిషి పాతబట్టలను వదిలేస్తాడు. కొత్తవాటిని ధరిస్తాడు. ఆత్మ కూడా అంతే. పాత శరీరాన్ని విడిచేస్తుంది. కొత్తదానిని ధరిస్తుంది. ఇది ఉహాజనితం కాదు. జీవితాన్ని కాచి వడబోసి కనుగొన్న నిత్య సత్యాలు! ప్రకృతికి పరిణామమే కాని నాశనం లేనే లేదు. గింజ చెట్టుగా మారుతుంది. చెట్టు కర్రగా మారుతుంది. కర్రకు నిప్పంటుకుని బూడిద అవుతుంది. బూడిద మట్టిగా పరిణమిస్తుంది. ప్రకృతి సాంతం ఇంతే! ఇది ప్రకృతి ధర్మం! ఈ ప్రకృతి ధర్మాన్ని అనుసరించే ఆత్మ పరిణామం. అది నశించదు'.

'జీవితానికి మృత్యువు కేవలం మార్పు మాత్రమే. అంతం కాదు. భౌతికంగా ఆలోచించినా మనిషి చనిపోయిన విధంగా అతడి ఆస్తిపాస్తులు చావడం లేదు. మరణించినవారి మరణశాసనాన్ని అమలుపరచాల్సిన అవసరం ఉన్నది. వారి సంతానం, వారసులు వారి అభీష్టాలను తీర్చవలసి ఉన్నది! శాసనపరంగా మరణించిన వారికే హక్కులు ఎక్కువ!! కొడుకు తండ్రి రూపంలో పుట్టుతున్నాడు. తలితండ్రులనుంచి వారి సంతానం వట్టి జీవితాన్నే అందుకొనదు. వారి కోపం, గుణగణాలు, బుద్ధి, ఆరోగ్యం, అనారోగ్యం అన్నింటిని అందుకుంటున్నారు. ఇవన్నీ ఏడు తరాలలనుండి సంక్రమిస్తాయని శాస్త్రం చెప్తున్నది. అన్నింటివలెనె ఆస్తి కూడా సంతానానికి చెందుతున్నది. తలిదండ్రులు విగత జీవులైనప్పుడు సంతానంవారి విషయంలో కృతజ్ఞత, ప్రేమాభిమానాలు ప్రదర్శించాల్సి ఉన్నది. అందుకు సంబంధించినవే శ్రాద్ధాది కర్మలు'.

'మనిషి ఎంతో విచిత్రమైనవాడు. తన అంతరంగాన్ని మార్చలేడు. బహిరంగాన్ని బ్రహ్మాండంగా మార్చగలడు!! మనిషి గ్రహాంతరాల మీద అడుగులు వేస్తున్నాడు! సంతోషమేకాని తన ఈర్ష్యాద్వేషాలను, అభిమాన దురభిమానాలను సంస్కరించుకొనలేక పోతున్నాడు. వదలుకోవడం అసాధ్యం. అసంభవం. సంస్కారమే జరుగలేదా అని దిగమ్రింగుతున్నాడు. బయట పడలేక పోతున్నాడు. ఇది వదలడం కాదు. మరింత వేగంచేయడం! వేదం మనిషిని అధ్యయనం చేసింది. మనిషి స్వభావాన్ని చదివింది. మనిషి మనసును చూసింది. మానవ స్వభావపు నిత్యసత్యాలను చాటింది! నాటి నుంచి నేటివరకు ఏనాటికైనా మారేది మనిషి స్వభావం కాదు, వేషం మాత్రమే! పయనానికి నాడు రథం వాడితే, నేడు విమానాన్ని ఉపయోగిస్తున్నాం. చక్ర భ్రమణం మూలసూత్రంలో మార్పు లేదు. మార్పు ఆకారంలో మాత్రమే! ఈ సూత్రం అన్వయించుకుంటే అన్నిటికి చెల్లుతుంది.

'వ్యసనాన్ని మనిషి ఏర్పరుచుకున్నాడు. భగవద్దత్తం కాదు. భగవంతుడు ప్రసాదించినవన్నీ మానవుడి శ్రేయస్సునకే అవుతాయి. మానవుడు ఒక విచిత్రప్రాణి. తనను తాను ధ్వంసం చేసుకోవడంలో నిపుణుడు! ఈ నైపుణ్యం ఇతర ప్రాణులకు లేదు!! మనిషి ఇతరులను సహితం ధ్వంసం చేయగల దిట్ట!!! జూదాన్ని ఒక వ్యసనంగా మనిషి ఏర్పరుచుకున్నాడు. ఎంతో నాగరికులమని చెప్పుకునే జాతులు సహితం నేటికీ ఈ వ్యసనం నుండి బయట పడలేకున్నాయి! సత్యమేమిటంటే ఈ నాగరికత మనిషికి మత్తునిచ్చి జూదపు సంకెళ్లలో బంధించింది! నేటి నాగరికత ప్రధాన లక్షణమేమిటంటే ఇది బంధాలను తెలియనీయదు!! కట్లలో కృంగేవాడు సహితం తానూ స్వతంత్రుడిని అని అనుకొనుకుంటాడు!!!'.

'వేదసూక్తం జూదాన్ని గురించి సుందరంగా వివరించింది. బహుశా ఇంత కొద్దిలో వేదాన్ని గురించిన ఇంత వివరణ సాహిత్యంలో కనిపించలేదు. ఇంత వివరించినప్పటికీ ధర్మరాజు, నలుడు జూదమాడేకదా నలిగినారు! మనిషి వేదం చెప్పింది వినకపోతే చెడిపోతున్నాడు!! అందుకు వీరి వృత్తాంతమే సరైన నిదర్శనం. ఒక వ్యసనాన్ని కలిగించుట, నేర్చుకునుట సులభం. మాన్పించుట, మానడం దాదాపు అసాధ్యం. వ్యసనం వ్యక్తి అధిగమించాల్సి ఉన్నది! అందుకే వేదం వ్యసనపరులనే సంబోధించింది. "అక్షైర్మాదీవ్యః కృషిమిత్కృష", అంటే, జూదమాడవద్దు, కృషి చేయాలి, కృషి చేయాలి అని! కుటుంబాన్ని గురించి వేదానికి ఎంత ఆవేదన! కుటుంబమే కదా లోకానికి మూలం!'.

'ప్రకృతి విచిత్రాతి విచిత్రం, నిగూఢాతి నిగూఢం. విశాలాతి విశాలం. ఇంకేమని అనగలం? ఇంతే. అయితే, ప్రకృతి ఇంతేనా? కాదు. భాష ఇంతే! భాష పరిమితం. ప్రకృతి అపరిమితం. అపరిమితమైనదాన్ని పరిమితమైనదానితో చెప్పకూడదు. అందుకే ఆకాశం ఆకాశం లాంటిదని, సముద్రానికి సముద్రమే ఉపమానమని అన్నారు వాల్మీకి మహర్షి. సృష్టి మొదలై ఇప్పటికి 195,58,85,170 పైగా సంవత్సరాలు. పాశ్చాత్యులు పేర్కొంటున్న చరిత్ర అనే పదానికి కనీసం వెయ్యేళ్లు కూడా లేవు. ఈ పరిజ్ఞానంతో అనంతమైన కాలాన్ని కొలవడానికి ప్రయత్నించడం కాళిదాసు అన్నట్లు "గమిష్యామ్యుపహాస్యతామ్" మాత్రమే. నాగరికతలు ఎన్ని వచ్చినాయో, ఎన్ని భూస్థాపితాలైనావో రాతియుగం లాంటి కాలమానానికి అందనటువంటిది. ఇందులోని తాత్వికత ఏమిటంటే, ఏదీ ఎప్పటికీ ఎదుగూనే వుండదు. పెరుగుట, తరుగుట ప్రకృతి నియమం. ఈ చిన్న విషయం తెలియని వాళ్లు చెప్పే చరిత్ర అనే దానిని అనంత చరిత్రగల భారతీయులం మనసా, వాచా, కర్మణా నమ్ముతున్నాం! ఇది పతనానినికి పరాకాష్ట కాదా!'.


'ఈ అనంతమైన కాలక్రమంలో భూమిమీదనుండి అగ్ని అదృశ్యమైన కాలం ఉండవచ్చును. అగ్ని ఆకాశాన, భూమిమీద, జలాలో వున్నాడు. భూమిమీది అగ్ని అదృశ్యమైనప్పుడు జలాలోని అగ్నిని ఆవిష్కరించడానికి జరిగిన బృహత్ ప్రయత్నపు సంకేతమే వేదం. అది అలా సూక్త సంకేతంగా కనిపిస్తున్నది. అదృశ్యమైన అగ్నిని పునః ప్రతిష్ఠించడం సామాన్య విషయం కాదు. ఇది వేదకాలంలోనే జరిగి వుండాల్సిన అవసరం లేదు. అంతకు ముందు ఎన్నడో జరిగినదానిని వేదం ఉల్లేఖించి ఉండవచ్చును. రెండు వేల ఏండ్ల క్రితంనాటి బైబిలులో సృష్టి ఆదిని గురించి చెప్పబడింది!

'ప్రాణి దేనివలన జీవిస్తున్నది? ఏది పోవడంతోనే జీవితం చాలిస్తున్నది? ఆ ఉన్నదేది? ఈ పోయిందేది? ఇది ప్రశ్నే! దీనికి జవాబు లభించడం లేదు, దొరకడం లేదు! దొరకదు, లభించదు కూడా!! ఎందుకంటే ఇది సత్యం. ఇది ఋతం. దీనిని ఎవరూ చూడలేరు! ప్రాప్రాణం, ఆత్మ, ఉన్నంత కాలం జీవితం వుంటుంది. ఇవి లేనప్పుడు కళేబరమే మిగులుతుంది. ప్రాణం, ఆత్మ, నామ వాచకాలు మాత్రమే! వాటి స్వరూప స్వభావాలు తెలియవు! వేద సూక్తంలో మనసు ప్రాణమైంది. మనసే ప్రాణమని అప్పటి అవగాహన. మనసుకు, ప్రాణానికి రూపం లేదు. కాబట్టి పర్యాయమైన తప్పు కాదు. మనసే మనిషిని కదిలిస్తున్నది. మనసులేకుంటే ఏ అవయవం కూడా తన విధి నిర్వర్తించలేదు. మనసులేనప్పుడు కళ్లుచూసినా కంచలేదు. ఈ న్యాయం అవయవాలన్నిటికీ వర్తిస్తుంది. అందువల్లనే మనసున్న ప్రాణం అని అన్నారు పెద్దలు. ఈ మనసు మనిషిని వదిలి ఎక్కడికి వెళ్తుంది? అదే ప్రశ్న వేదం, సూక్తంలో ఉన్నది. అన్వేషణ ఎంతో అందంగా చెప్పడం జరిగింది. ఇదొక అంతంలేని అన్వేషణ!'.

'అన్వేషణే జీవితం. చివరకు మనం ఆలోచించినవి, అనుకున్నవి లభించడం అరుదు. అలాంటప్పుడు సృష్టి మూలాన్ని గురించి చేసే ఆలోచనకు అంతమెక్కడిది? విశ్వాన్ని నిర్మించినవాడు, నిర్మించేవాడు విశ్వకర్మ. కర్మను బట్టే నామం. ఆ పదార్థమెలాంటిది? ఆ అన్వేషణలోనే పేర్లు. ఇవి మనం పెట్టినవే. అసలు ఆ పదార్థమెలాంటిది? ఇది ప్రశ్నే! వేదం, సూక్తములలో సృష్టిని గురించి తెలిసికొనే జిజ్ఞాస ఉన్నది. ఒక మహత్తరమైన ప్రశ్న ఉన్నది. లోకాలను సృష్టించిన వాడు దేనిమీద నిలిచినాడు? విద్వాంసులైన వారు ఈ విషయాన్ని అడగాల్సింది మనసునే. విశ్వాన్ని సృష్టించిన వాడు సృష్టికి పూర్వం ఎక్కడ నుండి సృష్టించాడన్నది మేధావులు ప్రశ్నించుకోవాలి! ఇది ఇంతవరకు ప్రశ్నగానే మిగిలి పోయింది! అసలు ఈ భూమి దేనిమీద నిలిచి ఉన్నది? ఇది కూడా ఈనాటివరకూ మనిషి మేధస్సుకందని, అంతుచిక్కని కోట్ల కోట్లాది రూకల ప్రశ్న. జవాబిచ్చే సామర్థ్యం ఎవరికైనా వున్నదా?'.

**(డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)**

## బాలల మనో వికాస విజ్ఞాన కథలు "బాల రంజని "



పిల్లలు కథలు అంటే చెవి కోసుకుంటారు. కథలంటే ఆసక్తి చూపుతారు. ఇంకా ఊకుడు కథలు అంటే పిల్లలకి ఎంతో అభిమానం. తాతయ్య, బామ్మలు పిల్లలను పడుకోబెట్టుకొని కథలు చెబుతూ ఉంటే ఆనందంగా ఊ కొడుతూ మాగన్ను నిద్రపోతారు .కథలో ఒక గొప్ప మహత్తరమైన శక్తి ఉంది .కథ ఊపిరి ఉన్నటువంటి శరీరం లాంటిదిగా చెప్పవచ్చు. మరణం లేనటువంటిది, ఎల్లకాలం నిలిచి ఉండేది కేవలం కథ మాత్రమే అనడంలో సందేహం లేదు కథ పాఠకుల హృదయాల్లో ఎల్లకాలం నిలిచి ఉంటుంది.

బాలల కోసమే రచనలను చేస్తూ, పిల్లల కోసం ఆసక్తిదాయకమైన భావాలను, నీతితో కూడిన కథలను రంగరించి రాయడంలో సిద్ధహస్తులు బాలల రచయితగా పేరు తెచ్చుకున్న ఎల్. రాజా గణేష్ గారు. విశ్రాంత ఉద్యోగిగా, విశ్రాంతి లేకుండా అవిశ్రాంత కుడిగా బాలల కోసం రచనలను చేయడంలో రాజా గణేష్ గారు ముందు వరుసలో ఉన్నారు అనడం వాస్తవం. రాజా గణేష్ గారు అభినందనీయులు.

బాలల మనోవికాసం కొరకు, విజ్ఞానంతో కూడిన హాస్య, వినోద, నీతి కథలను" బాల రంజని" పుస్తక రూపంలో 35 నీతి కథలతో అద్భుతమైన చక్కటి సందేశాన్ని నీతిని తెలియజేసే ప్రయత్నం చేశారు రచయిత గారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఆబాల గోపాలం చదవలసిన కథల పుస్తకం ఇది. ప్రతి పాఠశాలలో గ్రంథాలయంలో పిల్లల కోసం ఉండ దగిన పుస్తమిది. జీవితంలో ఎన్ని లోటుపాట్లు ఎదురై నా సరే ఆత్మవిశ్వాసం తో ఆత్మబలం తో ఉండాలి ధైర్యంగా సాధించాలి తప్ప అధైర్య పడకూడదు ప్రాణం అమూల్యమైనదని సందేశాన్ని "అంగవైకల్యం లోపం కాదు" అనే కథలో చక్కగా వివరించారు రచయిత రాజా గణేష్ గారు.

కష్టాలు ,ఉపద్రవాలు వచ్చినప్పుడు అందరూ కలిసికట్టుగా ఉంటే సురక్షితంగా ఉండగలమనే నీతిని జంతువుల పాత్ర ద్వారా" కలిసి ఉంటే కలదు సుఖం" అనే కథలో తెలియజెప్పాడు.మరో చక్కటి కథ "సృష్టిలో గొప్పది. "ఇందులో కుళ్లు బుద్ధి ఉన్నవారు, వేరుకు చెదలు పట్టిన చెట్టు లాంటి వారు. ఎప్పటికైనా కుళ్ళి పోవాల్సిందే కాలి పోవాల్సిందే .మంచిగ మసులుకుంటే అందరికీ మంచిదనే సందేశం ఇందులో ఉంది. రాము శ్యాము పాత్రల ద్వారా" సమయ స్ఫూర్తి"కథలో ఆపద ఎదురైనప్పుడు సమయస్ఫూర్తితో ఏ విధంగా తన స్నేహితుని కాపాడు కున్నాడో వివరించారు. బాలల కు తప్పనిసరిగా సమయస్ఫూర్తి ఉండాల్సిన ఆవశ్య కతను నొక్కి వక్కాణించారు రచయిత. చాలా చక్కటి సందేశంతో కూడిన కథ ఇది.

అపాయంలో ఉపాయం వెతుక్కోవాలి లేనిపోని భయం దగ్గరికి రానివ్వకూడదని బోధన" ధైర్యమే వెలుగు" కథలో ఉంది. కోపం కత్తిలాంటిది కోస్తుంది కూడా అంతే .కానీ సూది అలాంటిది కాదు. పూల సమూహాల్ని కలిపి ఒక దండ లాగా మారుస్తుందనే చక్కటి నీతిని "తాతయ్య చెప్పిన నీతి"లో రచయిత రాజా గణేష్ గారు వివరించారు. ఇందులోని 35 కథలు ప్రతి ఒక్కటి ఆణిముత్యంగా చెప్పవచ్చు. ప్రతి కథలో ఏదో ఒక నీతి ఉంది.ఇలాంటి కథలు మరెన్నో రాజా గణేష్ గారి కలం నుండి జాలువారాలని కోరుకుందాం. రచయిత గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేద్దాం

పుస్తక ముఖచిత్రం అందంగా బాలలతో కూడి ఆకర్షణీయ0గా ఉంది. మొత్తం పేజీల సంఖ్య 96. పుస్తకం ధర 120 రూపాయలు.

పుస్తక ప్రతులకు: ఎల్ .రాజా గణేష్, ఇంటి నెంబర్ 26 బి47 బి1 , చైతన్య నగర్ , పాత గాజువాక, విశాఖపట్నం 530026, 9247483700

**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105**

## మనసు తడిపే అక్షరాలు



ఆయన కలం మట్టివాసనతో పరిమళించే అక్షరాల్ని ఆవిష్కరిస్తుంది. ఆ అక్షరాలు ఆత్మీయరాగాలై హృదయాలను తడితడిగా స్పృశిస్తాయి. పదునెక్కిన రుతుగీతాలై జీవితాలను సమాధానపరుస్తాయి. చూపుల చౌరస్తాలో నిలబడి నాణ్యమైన మనిషితనం కోసం అన్వేషిస్తాయి. ప్రశ్నించే గొంతులకు చైతన్యపు శ్వాసనిస్తూ వెన్నెలవెలుగుల్ని పంచే తేజోరేఖలైపోవాలని తపిస్తాయి. ఆయనే మూడు దశాబ్దాలుగా అక్షరాల చినుకులను అభివ్యక్తి తొలకరిలోంచి కవితా వర్షంగా కురిపిస్తున్న కవి కొమ్మవరపు విల్సన్ రావు. మానవజీవన సంక్షోభమే నేపథ్యంగా ఆ సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చాలనే ప్రయత్నంలో మానవ సంబంధాల వెలుగులను అంతటా నింపాలనే తపనతో కవితాయాత్ర సాగిస్తున్న ఈకవి ఇదివరలో మానవీయవిలువల పరిమళాలు వెదజల్లుతూ న్యాయనిర్ణేత నీవే, తెల్లారితే!, దేవుడు తప్పిపోయాడు సంపుటాలను వెలువరించారు. శ్రామిక, కర్షక జీవనదృశ్యాలను ఆవిష్కరించిన 'దేవుడు తప్పిపోయాడు' సంపుటి ఎనిమిది పురస్కారాలను అందుకుంది. ఇప్పుడు వాటికి కొనసాగింపుగా సామాజిక సంవేదనలతో, మానవజీవనలోతుల్లోని బహుపార్శ్వాలతో 69 ఖండికలను ఆవిష్కరించిన సంపుటి 'నాగలి కూడా ఆయుధమే'.

మానవజీవనసంఘర్షణలోని అనేక పార్శ్వాలను ఈ కవి కలం స్పృశించింది. అందుకే ఈదేశపు జీవితమయ్యే, ఉత్పత్తికి జీవమయ్యే నాగలి, తనలో ఆవిష్కృతమైన కొత్తదేహదారుల్ని తడిపే తొలకరిమేఘం, మూఢత్వాన్ని పోషిస్తున్న తన అంతర్భాగాలపై ప్రకటించే యుద్ధం, మిట్టపల్లాలకు తావులేని భూమి, మనుషులు కొత్తవిత్తనాలై పరిమళించే మట్టివాసన, విశ్వవీణపై మంద్రంగా మీటడానికి తనలో నిక్షిప్తం చేసుకున్న స్నేహరాగాలు... ఇవన్నీ ఈ కవి కవితా వస్తువులయ్యాయి. మట్టపరిమళాలకు పెద్దపీట వేసిన ఈ కవిత్వం రైతన్నకు హారతిపట్టింది. అతని విషాదజీవనదృశ్యాలను ఆర్ద్రంగా ఆవిష్కరిస్తుం దిలా... 'ఆకలి డొక్కలు నింపే/చట్టాలు చేయాల్సిన చట్టసభలు/ భూమిగండెకు ఊపిరిపోయడం/ఒక మానవోద్వేగమని తెలియక/నాగలిని నిలువునా చీల్చేస్తున్నపుడు/ అభివృద్ధి ఎరుగని చట్టాలన్నీ/దారంతెగిన పతంగుల నాట్యవిన్యాసాలే (నాగలి కూడా ఆయుధమే)... ఈ కవితాపాదాలు చట్టసభలు నిర్వర్తించవలసిన కర్తవ్యాన్ని బోధిస్తున్నాయి. విత్తనం ఎదపెట్టడమంటే మట్టికడుపులో బీజం పడిన సంతోషమని, నాట్లు వేయడమంటే తొలిచూపు కాన్పులో అమ్మపడిన కష్టమని తెలుసుకున్న రైతుకు ఈ కవి తన కవితాకిరీటాన్ని తొడుగుతాడు. 'దుక్కిదున్నడమంటే/యుద్ధక్షేత్రంలో పరాక్రమించడం అని తెలిసిన/ నేలతల్లి బిడ్డడా/అవసరమైనప్పుడు నాగలి కూడా ఆయుధమై శత్రుసంహారం చేస్తుంది కదా' అంటూ అతడిని అప్రమత్తుణ్ణి చేస్తాడు.

దళితజీవనప్రవంతి కాంతులతో వెల్లివిరియాలని ఆకాంక్షిస్తుంది ఈ కవికలం. 'నన్ను నేనుకోల్పోయి ఎన్నేళ్లయిందో/అప్పటినుంచి ఇంకా వెతుకుతూనే వున్నాను / అలసటలేని దేహాన్ని/ఆకాశపువాకిలికి అతికించి/ మణిమయకాంతుల జీవితం కోసం/మరణించిన నా దేహానికి మనిషితనాన్నద్ది/ ఆత్మగౌరవాన్ని వీపున మోస్తూ తిరుగుతున్నాను(ఆశపువ్వు) అంటూ మనిషి తాను కోల్పోయిన అస్తిత్వం కోసం ఎంతగా తపిస్తాడో తెలియజేస్తుంది. 'ఇప్పుడు మనిషిని వెలివేసిన/కక్కుర్తి మనుషుల ముఖంపై/పరదాలు తొలగించి చూడడమంటే/ పిరికివాడు ధైర్యాన్ని కూడగట్టుకోవడం లాంటిదే'(ఇప్పుడు) అంటూ మనిషి కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది. రాజ్యం నమ్మించి మట్టిమనుషులను లొంగదీసుకునే వైనాన్ని ఎండగడుతుంది. ఇంకా దుఃఖిత జీవనాల పక్షాన నిలిచిన ఈ కవి కలం 'వర్తమానం లేని నిత్యవిషాదాంత అతివల కోసం మహాశ్వాసను తొడుక్కొని జీవనోత్సాహంతో ఉద్భవించే స్వప్నశిశువు(స్వప్నశిశువు) కోసం నిరీక్షిస్తుంది. ఎడతగని వైరుధ్యాల సంఘర్షణ మధ్య పోరాటాల కెరటాల్ని నెత్తిన మోసుకుంటూ మనిషి చేసే అనంత ఆకలియాత్రను రికార్డు చేసింది.

కరోనాకల్లోలానికీ ఈ కవి కలం సముచితరీతిలో చలించింది. మనుషుల మధ్య భావోద్వేగాలను చెల్లాచెదురు చేసిన కరోనా విపత్కరకాలంలో దేశంకాని దేశం నుంచి కరోనాతో తిరిగివచ్చిన తన భర్తతో 14 రోజులపాటు(క్వారంటైన్ కాలం) పంచుకోలేని భార్య భావోద్వేగ క్షణాలు ఈ కవి కలంలో కవిత్వీకరణ చెందాయిలా.... 'అయినా/చూడగానే ఎదురేగి నిన్ను హత్తుకోలేని/అలసిన నీ నుదుటిపై ముద్దెట్టుకోలేని/కనీసం శ్వాసను చూడలేని అసహాయురాలిని' (చంటిదాన్ని చంకనేసుకొని)... 'ఇవ్వాళ ఎందుకో గాలికి కూడా భయమేసినట్టుంది నన్ను తాకడానికి...ఊపిరిరాగంతో/ వెన్నెలజెండాపై రెపరెపలాడుతూ/ సూర్యధారల్ని నా కళ్లలోకి ఆవాహన చేసుకొని/చైతన్యానికి ప్రతిరూపాన్నై/ చిత్రవర్ణజీవనరాగాన్ని ఆలపిస్తాను'(చిత్రవర్ణజీవనరాగం) ...తాను అనుభవించవలసిన జీవితం మరలిరానిలోకాలకు తరలిపోయిందని, అలాంటి జీవితాన్ని మళ్లీ అనుభవించడానికి చైతన్యవంతుడు కావాలని కవి ఆరాటపడుతున్నాడు. అస్తిత్వలేమి తనను ఒంటరివాడిని చేసిన వైనాన్ని గుర్తుచేసుకుంటాడు. కరోనాకల్లోలంలోని ఒంటరితనాన్ని మనిషి జీవితంలోని అస్తిత్వలేమికి సంలీనం చేయడం ఇక్కడి ప్రత్యేకత. 'నా ఆత్మలో అతడింకిపోయాడో/అతని ఆత్మలో నేనింకిపోయానో గానీ/ఏదో తెలియని ఊహ ఒకటి/నాలో ఊపిరిపోసుకొని మౌనినైనప్పుడు/నా మౌనానికి మాటలు కూర్చే నాయకుడౌతాడు(హి ఈజ్ మై సిన్సియర్ లవర్) అంటూ ఈ కవి మిత్రత్వంలోని ఆత్మీయబంధానికి అక్షరరూపమిస్తాడు. ఆలోచన కాంతిపుంజమై చూపుకాగడాగా వెలిగే స్వేచ్ఛ కోసం అన్వేషిస్తాడు. 'ఆయన మునివేళ్ల నుంచి రాలే వాక్యాలు/పొద్దున్నే పలకరించే వసంతమేఘాలు' అంటూ గురువు శివారెడ్డికి అవాజ్యమైన ప్రేమను ప్రకటించుకుంటాడు.

ఆ కవి పలు కవితాఖండికల్ని వాచ్యంగా కాకుండా ధ్వన్యాత్మకంగా కూరుస్తాడు. 'నాకు కనిపించని/నా రహస్యపు మానస వాకిలి తెరిచి/తలారా స్నానం చేయించి /ప్రతిరోజూ కొత్తజీవితాన్నిచ్చే/నా గది తాళం చెవులు పోయాయి (ఎదురు చూపు) అంటాడొకచోట తాను పోగొట్టుకున్న విలువైన లక్ష్యాన్ని ఉద్దేశించి. తన మహోన్నత ఆశయం తలుపులు తెరవడానికి కాలం పోగొట్టిన తాళం చవులు వెతికిపెట్టే చైతన్యం కోసం ఎదురుచూస్తాడు. తాళం చెవులు పదప్రయోగం కవితాఖండిక అంతరార్థాన్ని సూచిస్తుంది. రహస్యమానసవాకిలి భవిష్యత్తు ఆశయాన్ని సూచిస్తుంది. 'జీవితంలో ఎడతెగని యుద్ధం చేస్తూ/అనేక శాఖలుగా విడిపోయిన/నన్ను ఒక్కటి చేసి దిద్ది తీర్చి/ నాలో తడితడిగా కరచాలనం చేసేది'(జ్ఞానవాక్యం) అంటూ తనను తీర్చిదిద్ది తన మనసును తడిచేసి వెళ్లిపోయిన ఆత్మవిశ్వాసపు జ్ఞానవాక్యం కోసం ఎదురుచూస్తాడీకవి. స్వేచ్ఛను కోరే మాట గొంతులోనే హత్యకు గురైపోవడం, గుండెల్లో తడి ఇంకిపోతే కళ్లు నదులు కాలేకపోవడం, అమ్మ ప్రేమంత ఆకాశపు వైశాల్యం, శ్రమజీవి సూర్యుడిని కళ్లలో వేసుకొని నిష్క్రమించడం వంటి విలక్షణ పదచిత్రాలు ఈ కవిత్వంలో చోటుచేసుకొని మనల్ని ముప్పిరిగొంటాయి.

విల్సన్ రావు ఆశ, శ్వాస అయిన ఈ కవిత్వం ఆశాస్వప్నపు నదుల్లో ఈదుకుంటూ మట్టిపరిమళాల్ని తనలోకి ఆవాహన చేసుకుంటుంది. జీవన్మరణ సందర్భాలను అధిగమించేందుకు కన్నీటి చెమ్మలో పదునెక్కిన రుతుగీతం అవుతుంటుంది. అన్నదాత కన్నీటికి బాష్ప చెబుతుంది. మనసును వెయ్యిఓల్టుల బల్బులా వెలిగించే స్నేహసుగంధం అవుతుంటుంది.

నాగలి కూడా ఆయుధమే , విల్సన్ రావు కొమ్మవరపు కవిత్వం, పుటలు 182, వెల రూ.200, రచయిత సెల్: 8985435515

**– డాక్టర్ కొత్వాలు అమరేంద్ర (సెల్ 9177732414)**

## గుంట నక్కలు



డిజిటల్ యుగపు రోబోలు
వైరస్ పట్టిన నర సాఫ్ట్‌వేర్‌లు
అర్థం పర్థం లేని ఆరాటాలు
గమ్యమెరుగని గత్తర పరుగులు
ఆద్యంతమే లేని ధనదాహాలు
నైతికత ఇంకిన మర మనుషులు !
అశ్లీలతను ఆరాదించే నేత్రాలు
అబద్ధాలు ఆస్వాదించే చెవులు
తుమ్మ ముళ్ళను తలపించే
స్పర్శలు
నరమే లేని నర నాలుక నర్తనలు
కంపుకొట్టే స్వార్థ కపట
దుర్గంధాలు
పతనం అంచున పంచేంద్రియాలు
విచక్షణ మరిచిన దురాలోచనలు
దురాశలతో వేలాడే ఊడలు
మర్యాదల వెనుక మతలబులు
ఈర్ష్యలు నిండిన ఇకమతులు
ఇరుగు పొరుగంతా పరలోకులు
చేయూతలు తరిగిన చేతులు !
బంధాలన్నీ వ్యాపార వస్తువులు
స్నేహాలన్నీ తేనె పూసిన కత్తులు
విత్తం వెంట వేలం వెర్రి
పయనాలు
నర తోలు తొడుక్కున్న గుంట
నక్కలు
నవ్వుల వెనుక వెర్రి ప్రతీకార
జ్వాలలు
హితవరుల వేషంలో అసురులు !
అంతర్జాల సాగరమథనాలు
సాధించాలి స్మార్ట్ ఆణిముత్యాలు
నిర్మించాలి ప్రేమల పొదరిల్లు
చేరాలి ఆనందపు అంచులు
వికసించాలి నవ్వుల పువ్వులు
పరిమళించాలి వసుధైక
కుటుంబాలు !
చిగురించాలి మానవీయతలు
నాటాలి ఆంటీ అవినీతి విత్తులు
చెరపాలి అవాంఛనీయ గోడలు
విలువలతో వర్ధిల్లాలి ఆత్మీయతలు
ఇంటర్'నెట్' అల్లాలి
అనుబంధాలు
నరులు కావాలి నారాయణులు !

**మధుపాళీ**
**9949700037**

సూర్య
విజయవాడ
సోమవారం
25 డిసెంబర్ 2023
5

# బిజినెస్

## కృత్రిమ మేధ ఉత్పత్తుల కాంట్రాక్ట్‌ను కోల్పోయిన ఇన్ఫోసిస్

**● ఏఐ ఉత్పత్తుల అభివృద్ధికి సంబంధించి ఇన్ఫీతో ఓ గ్లోబల్ కంపెనీ ఒప్పందం ● అంతర్జాతీయ కంపెనీ తాజాగా ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తెలిపిన ఇన్ఫోసిస్**

బెంగళూరు : ప్రముఖ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఒక ఏఐ కాంట్రాక్ట్‌ను కోల్పోయింది. కృత్రిమ మేధ ఉత్పత్తుల అభివృద్ధికి సంబంధించి ఒక గ్లోబల్ కంపెనీతో కుదుర్చుకున్న ఎమ్ఓయూ రద్దు చేసుకున్నట్లు కంపెనీ తాజాగా స్టాక్ ఎక్స్‌చేంజ్‌కు తెలిపింది. కాంట్రాక్ట్ రద్దు చేసుకునేందుకు సదరు గ్లోబల్ కంపెనీ మొగ్గు చూపినట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. 1.5 బిలియన్ డాలర్లతో ఈ సెప్టెంబర్‌లో రెండు సంస్థల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఏఐ ఉత్పత్తుల అభివృద్ధికి సంబంధించి 15 ఏళ్ల గడువుతో రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలోనే గ్లోబల్ కంపెనీ కాంట్రాక్ట్ రద్దుకు మొగ్గు చూపింది. దీనితో, టెక్ ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న అనిశ్చిత పరిస్థితులపై చర్చ మొదలైంది. కాగా, శుక్రవా రం ఇన్ఫోసిస్ షేరు 1.68 శాతం మేర లాభపడి రూ. 1,562కు చేరింది.






## ఎయిర్ ఇండియాకు తొలి ఎయిర్‌బస్ ఏ350

న్యూఢిల్లీ : ఎయిర్ ఇండియాకు చెందిన తొలి వైడ్ బాడీ విమానం ఎయిర్‌బస్ ఏ350-900 ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. భారత్‌లో ఈ మోడల్ విమానాన్ని కలిగిన తొలి ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియానే. ఎయిర్ ఇండియా ఈ మోడల్‌వి 20 విమానాలను ఆర్డర్ చేసింది. 2024 మార్చి నాటికి ఎయిర్‌బస్ ఈ మోడల్‌కు చెందిన మరి 5 విమానాలను ఎయిర్ ఇండియాకు సరఫరా చేయనున్నది. ఎయిర్‌బస్ ఏ 350-900 విమాన ఆగమనం ప్రపంచ వేదికపై భారత విమానయాన రంగ పునరుత్థాన ప్రకటన వంటిదని ఎయిర్ ఇండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ అన్నారు.

## సోచ్ రెడ్ డాట్ సేల్




మునుపెన్నడూ లేనంత మెరుగ్గా సోచ్ రెడ్ డాట్ సేల్ తిరిగి వచ్చింది. వివిధ రకాల ఎత్నిక్ వేర్ లుక్లను 50% తగ్గింపుతో అందిస్తోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ రెడ్ డాట్ సేల్ నుండి, చీరలు, సల్వార్ సూట్లు, కుర్తాలు, కుర్తా సెట్లు, డ్రెస్ మెటీరియల్లు, ట్యూనిక్స్ మరియు కఫ్తాన్లతో సహా మీకు ఇష్టమైన అన్ని సోచ్ లుక్లను ఎంపిక చేసుకోవడానికి సిద్ధంగా ఉండండి. భారతదేశపు ప్రముఖ ఈవెనింగ్ మరియు అకేషన్ వేర్ బ్రాండ్ అయిన సోచ్, మిలియన్ల కొద్దీ తమ విశ్వసనీయ కస్టమర్లకు ఎత్నిక్కి కలెక్షన్ కు సంబంధించి సాటిలేని డీల్లను పొందే అవకాశంతో ఈ ద్వై-వార్షిక విక్రయాన్ని ప్రకటించింది. ఇది వివాహానికి చీర అయినా, మీ ఈవెనింగ్ సోయిరీకి స్టైలిష్ సల్వార్ సూట్ అయినా లేదా మీ శీతాకాలపు వార్డ్రోబ్లో గ్లామర్ను నింపేందుకు అధునాతన కుర్తా అయినా, ప్రతి ప్రత్యేక సందర్భం కోసం రూపొందించిన అద్భుతమైన ఎంసెట్ల శ్రేణిని ఇక్కడ కనుగొనవచ్చు. ఈ ప్రత్యేక విక్రయం కేవలం షాపింగ్ అనుభవం మాత్రమే కాకుండా విస్తృఎత శ్రేణిలో 50 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది. రెడ్ డాట్ సేల్ రూ. 749 నుండి ఎంపికల శ్రేణిని అందజేస్తుంది.

## భివాండి మెగా గేట్‌వేని ప్రారంభించిన ఢిల్లీవేరీ




హైదరాబాద్, : భారతదేశపు అతిపెద్ద పూర్తి సమీకృఎత లాజిస్టిక్స్ ప్రొవైడర్ అయిన ఢిల్లీవేరీ లిమిటెడ్ భివాండిలో తన అతిపెద్ద మెగా-గేట్వేని విజయవంతంగా నిర్వహించింది. 1,200,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన భివాండి ట్రక్కింగ్ టెర్మినల్ భారతదేశంలోని అతిపెద్ద లాజిస్టిక్స్ సౌకర్యాలలో ఒకటి మరియు ఆటోమేటెడ్ హబ్, క్రమబద్ధీకరణ, రిటర్న్లు మరియు సరుకు రవాణా కార్యకలాపాలను ఢిల్లీవేరీ పార్శిల్ మరియు పార్ట్-ట్రక్లోడ్ సరుకు రవాణా వాల్యూమ్ను ఒకేసారి నిర్వహించగల సామర్థ్యాన్ని మిళితం చేస్తుంది.ఆటోమేటెడ్ గేట్వే 196 డాకింగ్ స్టేషన్లను కలిగి ఉంది మరియు 8,000టన్నులకు పైగా సరుకు రవాణా చేయడానికి రూపొందించబడింది, దీని ద్వారా ప్రతిరోజూ 1600 వాహనాలు, ప్రతి 54 సెకన్లకు ఒక వాహనం ప్రయాణిస్తాయి. ఫెసిలిటీ యొక్క ఆటోమేషన్ సిస్టమ్, ఫాల్కన్ ఆటోటెక్ (ఢిల్లీ ఇన్వెస్ట్ చేసిన కంపెనీ)చే అభివృఎద్ధి చేయబడింది మరియు అమలు చేయబడింది, ఇది 1.8 కిమీ ఇంటిగ్రేటెడ్ డబుల్-డెక్ క్రాస్-బెల్ట్ సార్టర్లను కలిగి ఉంటుంది మరియు 5 కిమీలకు పైగా మెటీరియల్ రవాణా వ్యవస్థలను కలిగి ఉంది మరియు 32,000 షిప్మెంట్లు మరియు 17,000 17,000 యూనిట్లను ప్రాసెస్ చేయడానికి అమర్చబడింది. గంటకు. ఢిల్లీవేరీ మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాహిల్ బారువా మాట్లాడుతూ, మా విస్తరించిన భివాండి గేట్వే ప్రపంచ స్థాయి సేవా విశ్వసనీయత మరియు సామర్థ్యాన్ని కొనసాగిస్తూ ముంబై మరియు వెస్ట్ జోన్ యొక్క పెద్ద మరియు సరుకు రవాణాదారుల సామర్థ్యాన్ని పెంచడానికి మాకు సహాయం చేస్తుంది. ఇందులో మా పెట్టుబడులు ఫెసిలిటీ యొక్క అత్యాధునిక ఆటోమేషన్ సిస్టమ్లు మా నెట్వర్క్ మరియు పరిశ్రమకు పెద్దగా కొత్త ప్రమాణాన్ని సెట్ చేయడం ద్వారా సామర్థ్యం మరియు వేగంలో మెరుగుదలలను రూపొందించడానికి మాకు సహాయపడతాయన్నారు.

## ఎంటా విల్లాని ప్రారంభించిన టికే ఎలివేటర్

భారతదేశంలో పెరుగుతున్న మధ్యతరగతి హై-ఎండ్ రెసిడెన్షియల్ మార్కెట్లో పేలుడుకు దారితీసింది మరియు విలాసవంతమైన జీవనశైలి ఉత్పత్తులకు బలమైన డిమాండ్ ఏర్పడింది. కాంపాక్ట్ మరియు స్టైలిష్, ఎంటా విల్లా హోమ్ ఎలివేటర్ విలాసవంతమైన బహుళ అంతస్తుల ఇళ్ళు మరియు విల్లాలకు ఆదర్శవంతమైన పరిష్కారం.

ఎంటా విల్లా యొక్క విలక్షణమైన డిజైన్ తాజా ఇంటీరియర్ ట్రెండ్లతో సమకాలీన క్యాబిన్ల సొగసైన సౌందర్యాన్ని కలుపుతుంది. ఎలివేటర్ పరిశ్రమలో ఫార్వర్డ్ ఫేసింగ్ గ్లోబల్ లీడర్ అయిన టికె ఎలివేటర్ తమ కొత్త హోమ్ ఎలివేటర్ కాన్సెప్ట్ ఎంటా విల్లాని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఎంటా విల్లా ప్రత్యేకంగా భారతదేశంలోని కంపెనీ హోమ్బేస్లో బహుళ అంతస్తుల ఇళ్ళు మరియు విల్లాల కోసం రూపొందించబడింది, ఇక్కడ లగ్జరీ హౌసింగ్ మరియు జీవనశైలి ఉత్పత్తులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది.

## గూగుల్‌లో మరి 30 వేల మంది ఉద్యోగుల తొలగింపు ?

**● సేల్స్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించే యోచనలో గూగుల్ ● ప్రస్తుతం సేల్స్ విభాగంలో 30 వేల పైచిలుకు ఉద్యోగులు ● సంస్థలో ఏఐ వినియోగం పెరుగుతుండడంతో తగ్గుతున్న ఉద్యోగుల అవసరం ● ఫలితంగా, మరోమారు లే ఆఫ్స్ తప్పవని అంచనా**




కాలిఫోర్నియా : టెక్ రంగంలో కృత్రిమ మేధకు నానాటికీ ప్రాధాన్యం పెరుగుతోంది. తన కార్యకలాపాల్లో ఏఐ వినియోగాన్ని పెంచుతున్న గూగుల్ తాజాగా సేల్స్ విభాగం పునర్వ్యవస్థీకరణపై యోచిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతం గూగుల్ సేల్స్ విభాగంలో 30 వేల పైచిలుకు మంది ఉద్యోగులు ఉన్నారు. దీంతో, ఉద్యోగాల్లో కోత తప్పదన్న భయం వ్యక్తం అవుతోంది. వివిధ ప్లాట్‌ఫామ్స్‌లో యాడ్స్ విధానాన్ని సరళీకృతం చేసేందుకు గూగుల్ మెషీన్ లెర్నింగ్ సాంకేతికతపై ఎక్కువగా ఆధారపడుతోంది. కొత్త యాడ్స్ సృష్టిలో ఏఐ సాంకేతికతను ప్రవేశపెట్టి ఆదాయం పెంచుకుంటోంది. ఈ సాంకేతికత మంచి సామర్థ్యంతో పని చేయడం, ఉద్యోగుల అవసరం తగ్గడంతో గూగుల్ లాభాల మార్జిన్లు పెరుగుతున్నాయి. గూగుల్‌లో ఏఐ వినియోగం పెరిగే కొద్దీ ఉద్యోగాల్లో కోతలు మొదలవుతాయని 'ది ఇన్ఫర్మేషన్' సంస్థ తన నివేదికలో సూచించింది. ప్రస్తుతం గూగుల్ వినియోగిస్తున్న పర్ఫార్మెన్స్ మ్యాక్స్ యాడ్ టూల్ ప్రకటనల రూపకల్పన, ప్లేస్‌మెంట్ వంటి విషయాల్లో అడ్వర్‌టైజర్లకు సహకరిస్తోంది. అనేక విషయాల్లో స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకుంది. అప్పటికప్పుడు రియల్ టైమ్‌లో యాడ్‌లలో మార్పులు చేస్తూ ప్రకటనల ప్రభావశీలతను ఈ టెక్నాలజీ పెంచుతోంది. ఫలితంగా ఉద్యోగుల అవసరం తగ్గుతుండడంతో లే ఆఫ్స్ భయాలు మొదలయ్యాయి.

### లిటిల్ సింగమ్- చోటా భీమ్ మధ్య ఎపిక్ షో

## పోగోలో ఆగ్ ఔర్ పానీకి టక్కర్




కొత్త ఏడాదికి సరికొత్తగా స్వాగతం చెప్పేందుకు మీరంతా సిద్ధంగా ఉన్నారా. అయితే ఇది మీకోసమే. ఇన్నాళ్లు ఎంతగానో అలరించిన పాత్రలు ఇప్పుడు మిమ్మల్ని ఎక్సైట్ మెంట్ కు గురిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. భారతదేశంలో చిన్నారుల ఎంటర్ టైన్ మెంట్ కు కేరాఫ్ అయినటువంటి పోగోఛానెల్ లో ఐకానికి పాత్రలైన లిటిల్ సింగమ్ మరియు చోటా భీమ్ ఇప్పుడు కలిసి మిమ్మల్ని అలరించేందుకు సిద్ధమయ్యాయి. వీరిద్దరి కలయికలో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఆగ్ ఔర్ పానీ కి టక్కర్ డిసెంబర్ 31, ఆదివారం నుంచి ప్రసారమయ్యేందుకు సిద్ధంగా ఉంది. హిందీ, తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం మరియు మరాఠీ భాషల్లో ఇది మధ్యాహ్నం 1 గంటలకు ప్రసారం అవుతుంది. ఈ బ్లాక్బస్టర్ ఈవెంట్ ప్రేక్షకులను వారి సీట్ల అంచున ఉంచే అద్భుతమైన సాహసానికి హామీ ఇస్తుంది. రెండు లోకాలకు చెందిన దిగ్గజ సూపర్ విలన్లు, కిర్మదా మరియు కాల్ బలగాలు లిటిల్ సింగం మరియు కామ్ మధ్య నీటిలా ఘర్షణకు దారితీయడంతో కథనం మొదలవుతుంది. కానీ శక్తివంతమైన చోటా భీమ్ దీన్ని అడ్డుకుంటాడు. దీనిద్వారా రెండు లోకాలు ప్రమాదంలో పడతాయి. టైటాన్స్ ఆఫ్ ది టూన్ వరల్డ్ లో సూపర్కాప్ వర్సెస్ సూపర్హీరో తలపడినప్పుడు వారి మధ్య పోటీ మిమ్మల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది.

ఈ సందర్భంగా కిడ్స్ క్లస్టర్ – సౌత్ ఏషియా హెడ్, వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ, ఉత్తమ్ పాల్ సింగ్ మాట్లాడుతూ.. అందరికి ఇష్టమైన ఇద్దరు వీరులైన లిటిల్ సింగం మరియు ఛోటా భీమ్లను కలిపి క్రాస్ఓవర్ సినిమాలోలా 'ఆగ్ ఔర్ పానీ టక్కర్ లోకి తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం రిలయన్స్ యానిమేషన్, రోహిత్ శెట్టి పిక్చర్స్ మరియు గ్రీన్ గోల్డ్ యానిమేషన్తో పాటు యానిమేషన్ ప్రపంచంలోని ఉత్తమ మనస్సులు మరియు కళాకారులతో కలిసి వస్తోంది, అలాగే ఐకానిక్ టైటాన్స్ ఆఫ్ టూన్వరల్డ్ మరియు కిడ్స్ జానర్లో ఒక చారిత్రాత్మక సంఘటన ఉండబోతోందని అభిమానులకు వాగ్దానం చేస్తోంది. అని అన్నారు ఆయన. యానిమేషన్ పరిశ్రమలో అగ్రగామి సంస్థగా ఉన్నటువంటి గ్రీన్ గోల్డ్ యానిమేషన్ తో కలిసి తొలిసారిగా పని చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీతో మా దీర్ఘకాల అనుబంధాన్ని కొనసాగిస్తూ ఇలాంటి మరో మైలురాయిని అందుకోవడం గర్వంగా ఉంది.

థ్రిల్, ఊహించని సంఘటనలు మరియు హీరోయిజం యొక్క శక్తి, పూర్తిగా భిన్నమైన రెండు విశ్వాలను ఏకీకృఎతం చేయడం లాంటి విభిన్నమైన అంశాలు ఉన్న ఈ చిత్రం చాలా అద్భుతంగా ఉంటుంది. ఈ అసోసియేషన్ నిజంగా ఉత్తేజకరమైన ప్రక్రియ. ఇది దేశవ్యాప్తంగా ఉన్న మన యువ ప్రేక్షకుల హృఎదయాలను గెలుచుకుంటుందిఅని అన్నారు రిలయన్స్ యానిమేషన్ సీఈఓ తేజోనిధి భండారే.

## తెలంగాణలో కామధేను ఎన్ఎక్స్టీ విస్తరణ




హైదరాబాద్ : రిటైల్లో బ్రాండెడ్ టిఎమ్టి బార్ల తయారీ మరియు విక్రయదారు అయిన భారతదేశవు అతి పెద్ద తయారీదారు కామధేను లిమిటెడ్, తూర్పు తెలంగాణలో టిఎమ్టి బార్లలో మార్కెట్ వాటాను పెంచుకోవడానికి తన వ్యాపార వ్యూహాన్ని ప్రకటించింది. వ్యూహం ప్రకారం, కంపెనీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి ప్రణాళిక వేసింది. దాని ప్రీమియం బ్రాండ్ 'కామధేను ఎన్ఎక్స్టి- తదుపరి తరం హై-ఎండ్ ఇంటర్లాక్ స్టీల్ టిఎంటిబార్ 3,36,000 ఎంటి ప్రీమియం టిఎంటి బార్ల నుండి సంవత్సరానికి 4,80,000 ఎంటిన్ వరకు. కామధేను ఎన్ఎక్స్టి ప్రత్యేకమైన మరియు విమర్శనాత్మకంగా రూపొందించబడిన డబుల్ రిబ్, అలసట బలం మరియు డక్టిలిటీ దీనిని సాధారణ స్టీల్ బార్ల కంటే మెరుగైనదిగా చేస్తుంది. 'కామధేను ఎన్ఎక్స్టి' విలక్షణమైన డిజైన్ కాంక్రీట్ మిశ్రమంతో మెరుగైన ఇంటర్లాక్ కోసం ఒక బెంచ్మార్క్ను సెట్ చేస్తుంది, ఇది నిర్మాణానికి మరింత శక్తిని ఇస్తుంది. ఈ స్టీల్ బార్లోని రెండు కోణీయ పక్కటెముకలు ఉక్కు మరియు కాంక్రీటు మధ్య ఇంటర్లాక్ బలాన్ని పెంచుతాయి, తద్వారా భూకంప, డైనమిక్ ఇంపాక్ట్ మొదలైన ఊహించని శక్తులకు లోబడి ఉండే నిర్మాణాలకు సరైన భద్రతను అందిస్తుంది. ఇది వంతెనలు, ఫ్లైఓవర్లు, డ్యామ్లు వంటి కాంక్రీట్ రీన్ఫోర్స్ నిర్మాణాలకు అనుకూలంగా ఉంటుంది. థర్మల్ మరియు హైడల్ ప్లాంట్లు, పారిశ్రామిక టవర్లు, స్కైలైన్ భవనాలు, భూగర్భ వేదికలు. దాని ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడమే కాకుండా, కంపెనీ తన డీలర్ డిస్ట్రిబ్యూటర్ నెట్వర్క్ను కూడా విస్తరించాలని యోచిస్తోంది. ఒక సంవత్సరంలోపు మరో 100 మంది డీలర్లు డిస్ట్రిబ్యూటర్లను జోడించడం ద్వారా రాష్ట్రంలో తన నెట్వర్క్ను తిరిగి బలోపేతం చేసుకోవాలని కామధేను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం, కంపెనీకి తెలంగాణలో దాదాపు 400 మంది డీలర్లు పంపిణీదారుల నెట్వర్క్ ఉంది.

## రూ. 11,999కే 8జిబి ర్యామ్ లావా స్టార్మ్ 5జి




కొత్త ఢిల్లీ : భారతదేశపు ప్రముఖ స్మార్ట్ ఫోన్ బ్రాండ్, లావా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈరోజు పవర్ హౌస్ స్టార్మ్ 5జి ను రూ. 11,999 ప్రత్యేక ప్రారంభ ధరకు, ఎంపికచేయబడిన బ్యాంక్ ఆఫర్స్ తో ప్రకటించింది. ఈ పరికరము డిసెంబరు 28 నుండి ఈ-కామర్స్ పోర్టల్ అమెజాన్ మరియు లావా ఈ-స్టోర్ పై అమ్మకానికి అందుబాటులో ఉంటుంది. స్టార్మ్ 5జి మీడియాటెక్ డిమెన్సిటి 6080 ఆధారితమైనది, 4,20,000 మించి ఏన్టుటు స్కోర్ ను పెంచుతూ శక్తివంతమైన ప్రాసెసర్ తో అపరిమితమైన గేమింగ్ పనితీరును అందిస్తుంది. దీనిలో ఈ విభాగములోనే ఉత్తమమైన 8జిబి ర్యామ్ ఉంది. ల్యాగ్-ఫ్రీ యూజర్ అనుభవముల్ కొరకు దీనిని 16జిబి వరకు విస్తరించవచ్చు, తద్వారా ఆసక్తి కలిగిన గేమర్స్ కొరకు మంచి నేస్తం అవుతుంది. విస్తరించదగిన 128జిబ్ రోమ్ గేమ్స్, యాప్స్ మరియు మల్టీమీడియా కంటెంట్ కొరకు తగినంత స్టోరేజ్ అందిస్తుంది. ఈ పరికరములో 120 హెడ్జె(సెఫ్రెష్ రేట్ మరియు వైడ్వైన్ ఎల్1 సహకారముతో 17.22 సెమీ (6.78) ఎఫ్‌హెచ్‌డి+ ఐపిఎస్ డిస్ప్లే ఉంది. ఇది గేమింగ్ సమయములో లేదా వీడియోలు చూసేటప్పుడు యానిమేషన్స్ లో అస్పష్టతను తొలగించి సుస్పష్టమైన మరియు ల్యాగ్ ఫ్రీ వీక్షణను అందిస్తుంది.

ఈ స్మార్ట్ ఫోన్ రెండు అద్భుతమైన రంగు వేరియంట్స్ లో గేల్ గ్రీన్ మరియు థండర్ బ్లాక్ లలో అందుబాటులో ఉంటుంది మరియు పక్కన బిగించబడిన అన్ అల్ట్రా-ఫాస్ట్ ఫింగర్ ప్రింట్ మరియు ఫేస్ అన్‌లాక్ లతో ఆధునిక భద్రతా ఫీచర్స్ కలిగి ఉంటుంది. స్టార్మ్ 5జి ఉత్తమమైన ఫోటోగ్రఫీ అనుభవము మరియు సెల్ఫీల కొరకు 50ఎంపి మరియు 8ఎంపి అల్ట్రా వైడ్ డ్యుయల్ రియర్ కెమెరా మరియు 16ఎంపి ఫ్రంట్ కెమెరాలతో ప్రీమియం గ్లాస్ బ్యాక్ డిజైన్ కలిగి ఉంది. ఇందులో అంతరాయం లేని రోజువారి వినియోగము కొరకు పెద్ద 5000 మెగాహెడ్జస్ బ్యాటరీ, ఈ విభాగములోనే మొట్టమొదటి 33వాట్స్ వేగవంతమైన చార్జింగ్ లు ఉన్నాయి. అదనంగా, స్టార్మ్ 5జి ఆధునిక క్లీన్ మరియు బ్లోట్‌వేర్ ఆండ్రాయిడ్ 13 పై నడుస్తుంది మరియు స్వచ్ఛమైన మరియు సహజమైన ఆండ్రాయిడ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ పరికరములో రెండు సంవత్సరాల భద్రతా అప్డేట్స్ తోపాటు హామీఇవ్వబడిన ఆండ్రాయిడ్ 14 అప్‌గ్రేడ్ అందించబడింది.

వినియోగదారు కేంద్రక బ్రాండ్ అయిన లావా తన స్మార్ట్ ఫోన్స్ పై ఎలాంటి బ్లోట్ వేర్ ఇన్స్టాల్ చేయకుండా ఒక వైఖరిని చేపట్టింది.

### సస్టైనబిలిటీ లైట్‌హౌస్‌గా ష్నైడర్ ఎలక్ట్రిక్స్‌ని

## గుర్తించిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్

హైదరాబాద్ ఎనర్జీ మేనేజ్మెంట్ మరియు ఆటోమేషన్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో అగ్రగామిగా ఉన్న ష్నైడర్ ఎలక్ట్రిక్, తన హైదరాబాద్, ఇండియా ఫ్యాక్టరీని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సస్టైనబిలిటీ లైట్హౌస్గా గుర్తించిందని ప్రకటించింది. ష్నైడర్ ఎలక్ట్రిక్కి ఇది మూడవ అటువంటి గుర్తింపు, దీని ఫ్యాక్టరీలు లెక్సింగ్టన్, కెంటుకీ మరియు ఫ్రాన్స్లోని లే వాడ్రూయిల్ ఫ్యాక్టరీలో వరుసగా 2021 మరియు 2022లో సస్టైనబిలిటీ లైట్హౌస్ హోదాను పొందాయి. ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్వృఎద్ధికి దారితీసిన తయారీదారులను గుర్తించడానికి వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2018లో గ్లోబల్ లైట్హౌస్ నెట్వర్క్ చొరవను ప్రారంభించింది. నెట్వర్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 150 కంటే ఎక్కువ అధునాతన లైట్హౌస్లను కలిగి ఉంది. వీటిలో కేవలం 17 కూడా సస్టైనబిలిటీ లైట్హౌస్లు, ఇవి పర్యావరణ పాదముద్రపై సాంకేతికత-ఆధారిత మెరుగుదలల కోసం ఫోరమ్చే గుర్తించబడ్డాయి. కలిసి, కంపెనీలు తమ కార్యకలాపాలలో స్థిరత్వం మరియు సామర్థ్యాన్ని కొత్త స్థాయిలను అన్లాక్ చేయడానికి సొల్యూషన్లను ఎలా ఉపయోగించవచ్చనే దాని యొక్క ఉత్తమ అభ్యాసాలను ప్రదర్శించడానికి ఇవి ఉపయోగపడతాయి.




ష్నైడర్ ఎలక్ట్రిక్స్ హైదరాబాద్ ఫ్యాక్టరీ మిషన్-క్రిటికల్ ఎలక్ట్రికల్ ఎక్విప్మెంట్ను తయారు చేస్తుంది మరియుఎల్ఓటి- ప్రారంభిం చబడిన పరికరాల ద్వారా ఆధారితమైన అధునాతన, క్లౌడ్-ఆధారిత తయారీ వ్యవస్థతో పనిచేస్తుంది, రియల్-టైమ్ డేటా మరియు స్మార్ట్ డెసిషన్- మేకింగ్ ప్రాసెస్ల కోసం ప్రిడిక్టివ్ అనలిటిక్లను ప్రభావితం చేస్తుంది. నాలుగు సంవత్సరాలలో, ప్లాంట్ దాని శక్తి వినియోగాన్ని 59% తగ్గించింది, 64% వేస్ట్ ఆప్టిమైజేషన్ మెరుగుపడింది, కర్బన ఉద్గారాలను 61% తగ్గించింది మరియు నీటి వినియోగాన్ని 57% తగ్గించింది. ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మరియు తద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించడానికి, హైదరాబాద్ బృఎందం ప్లాంట్లోని అత్యధిక శక్తి వినియోగదారులపై దృఎష్టి సారించింది: నిజ సమయంలో శక్తి వినియోగాన్ని నిరంతరం పర్యవేక్షించడానికి మరియు సర్దుబాటు చేయడానికి క్లోజ్డ్-లూప్ నియంత్రణతో కూడిన డేటా-ఆధారిత శక్తి నిర్వహణ వ్యవస్థ అమర్చబడింది.

## మళ్లీ పెరిగిన బంగారం ధర

**● తులం రూ. 260 మేరకు పెరుగుదల**
**● తులం 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58200**
**● 24 క్యారెట్ల బంగారం ధర రూ. 63490**
**● వెండి ధరలో రూ. 500 మేర తగ్గుదల**




హైదరాబాద్ : బంగారం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. రోజురోజుకు ధర పెరగడమే తప్ప తగ్గడం లేదు. తగ్గడం కంటే పెరగడమే ఎక్కువగా ఉంది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ ఉన్న నేపథ్యంలో బంగారానికి భారీగా డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలోనే పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా బంగారం ధరలు సైతం ఆకాశాన్ని తాకుతున్నాయి. శనివారం బంగారం ధరలో పెరుగుదల కనిపించగా తాజాగా ఆదివారం కూడా బంగారం ధర పెరిగింది. ఆదివారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ. 200 మేర పెరగగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 260 మేర ఎగబాకింది. దీనితో దేశంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58200కు చేరుకోగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర ఏకంగా రూ. 63490కు ఏగబాకింది. మరి ఆదివారం దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరల వివరాలు... 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర దేశ రాజధాని న్యూఢిల్లీలో రూ. 58350, దేశ ఆర్థిక రాజధాని ముంబయి, బెంగళూరులో రూ. 58200, చెన్నైలో రూ. 58750గా ఉన్నది. 24 క్యారెట్ల బంగారం ధర న్యూఢిల్లీలో రూ. 63640, ముంబయి, బెంగళూరులో రూ. 63490. చెన్నైలో రూ. 64090 వద్ద కొనసాగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58200గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 63490 వద్ద కొనసాగుతోంది. ఇది ఇలా ఉండగా, రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**తగ్గిన వెండి ధర**

ఒక వైపు బంగారం ధర పెరిగితే వెండి ధరలో మాత్రం తగ్గుదల కనిపించింది. ఆదివారం కిలో వెండిపై రూ. 500 వరకు తగ్గింది. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో వెండి ధరల వివరాలు... ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, పుణె వంటి ప్రధాన నగరాల్లో కిలో వెండి రూ. 79000 వద్ద కొనసాగుతోంది. ఒక చెన్నై, కేరళలో అత్యధికంగా రూ. 80500 వద్ద కొనసాగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నంలోనూ కిలో వెండి ధర రూ. 80500 వద్ద కొనసాగుతోంది.

## అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే ఎపిసోడ్ 3




అపరిమితమైన ఎంటర్టైన్మెంట్ను అందిస్తూ తిరులేని ఆదరణను దక్కించుకుంటున్న వన్ అండ్ ఓన్లీ తెలుగు ఓటీటీ మాధ్యమం ఆహా. ఈ మాధ్యమంలో అపూర్వమైన ఆదరణను దక్కించుకుంటూ దూసుకెళ్తోన్న టాక్ షో అన్స్టాపబుల్ విత్ ఎన్బీకే. నందమూరి బాలకృఎష్ణ హోస్ట్ చేస్తోన్న ఈ కార్యక్రమానికి వస్తున్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రీసెంట్గా అన్స్టాపబుల్ విత్ ఎన్బీకే ఎపిసోడ్ 3 ఆహాలో ప్రసారమైన సంగతి తెలిసిందే. ఎగ్జయిట్మెంట్తో కూడిన ఈ ఎపిసోడ్లో సుహాసిని మణిరత్నం, శ్రీయాశరన్లతో పాటు డైనమిక్ డైరెక్టర్స్ హరీష్ శంకర్, జయంత్ సి.పరాన్జీ కూడా పాల్గొన్నారు. ఎపిసోడ్ 3 హోస్ట్ బాలకృఎష్ణ సహా అతిథులుగా పాల్గొన్నవారందరూ కలిసి సీజన్ 1, సీజన్ 2ల్లో పాల్గొన్న అతిథులను వివిధ కేటగిరీల్లో విజేతలుగా నిర్ణయించారు. ఈ సరికొత్త స్పెషల్ అవార్డ్స్ ఎపిసోడ్లో ఎనర్జిటిక్ మాస్ మహారాజా రవితేజ మోస్ట్ అన్ ఫిల్టర్డ్ గెస్ట్, సీటీమార్ లైన్ అవార్డులని గెలుచుకోవటం విశేషం. ఎపిసోడ్లో లెజెండ్రీ నందమూరి బాలకృఎష్ణ ఉల్లాసంగా ఉత్సాహంగా అందరిలో నూతనోత్సాహాన్ని నింపారు. ఉస్తాద్ భగత్ సింగ్ దర్శకుడు హరీష్ శంకర్పై బాలకృఎష్ణ వేసిన పంచులతో ఎపిసోడ్ అంతా ఎనర్జీతో నిండింది. సుహాసినితో కలిసి బాలకృఎష్ణ చేసిన సినిమాలను గుర్తుకు చేసుకుంటూ మధుర క్షణాలను పంచుకున్నారు. ఇక శ్రీయాశరన్తో కలిసి నందమూరి హీరో చేసిన స్టేజ్పై చేసిన డాన్స్ అందరి ఉత్సాహాన్ని మరో లెవల్కి తీసుకెళ్లింది. అలాగే జయంత్ సి.పరాన్జీ సైతం ఈ ఎనర్జిటిక్ షోలో తనవంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించారు. ఎంతో గొప్పగా రూపొందించిన అన్స్టాపబుల్ విత్ ఎన్బీకే ఎపిసోడ్ 3ను అసలు మిస్ చేయకండి.. చక్కటి వినోదాన్ని పంచుతూ ఎవరి అంచనాలకు అందకుండా మ్యాజిక్ చేస్తోన్న అన్స్టాపబుల్ విత్ ఎన్బీకే కార్యక్రమాన్ని ఆహాలో వీక్షించండి.

## అత్యంత అందుబాటు ధరలో 5జి స్మార్ట్‌ఫోన్ - పోకో

2023- పోకో ఎం6 ప్రో 5జి అపారమైన విజయాన్ని అనుసరించి, ప్రముఖ టెక్నాలజీ బ్రాండ్ పోకో నేడు ప్రజాదరణ పొందిన సిరీస్కి సరికొత్త జోడింపు- పోకో ఎం6 5జిను ప్రకటించింది. రూ.9,499★ నుంచి ప్రారంభ ధరలో ఈ కొత్త స్మార్ట్ఫోన్ 5జి స్మార్ట్ఫోన్ విభాగంలో మరోసారి సంచలనాన్ని సృఎష్టించేందుకు సిద్ధమైంది. ఫీచర్-రిచ్, ఇన్నోవేటివ్ మరియు నమ్మదగిన పరికరాన్ని అందించడం ద్వారా సరసమైన 5జి విభాగంలో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంగా పెట్టుకుంది. దీని విడుదల సందర్భంలో పోకో ఇండియా కంట్రీ హెడ్ హిమాన్షు టాండన్ మాట్లాడుతూ, స్మార్ట్ఫోన్ పరిశ్రమలో అనేక ప్రథమాలను అందించడం ద్వారా ఎం సిరీస్ స్థిరంగా డిమాండ్ను పెంచింది. ఈ ఏడాది, భారతదేశంలో అత్యంత సరసమైన 5జి స్మార్ట్ఫోన్గా అవతరించిన మా ఎం సిరీస్ పోర్ట్ఫోలియోకు పోకో ఎం6 ప్రో 5జిని జోడించడం ద్వారా మేము 5జి విభాగంలో గణనీయమైన ప్రభావాన్ని చూపాము. ఇప్పుడు, పోకో ఎం6 5జి పరిచయంతో, మేము ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకు వెళుతూ, 5జి టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకు వచ్చే దిశలో మా లక్ష్యాన్ని కొనసాగించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. అదే విధంగా 5జి తీసుకొచ్చే ప్రత్యేక సదుపాయాలను అనుభవించే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము. పోకో ఎం6 5జి అనేది ఆ దృఎష్టిని వాస్తవంగా మార్చడానికి మా మార్గం అని వివరించారు. అద్భుతంగా రూపొందించిన పోకో ఎం6 5జి ఆకర్షణీయమైన మరియు అధునాతన స్కై డ్యాన్స్ డిజైన్ను ప్రదర్శిస్తుంది. పోకో ఎం6 5జి అనేది మీడియాటెక్ డైమెన్సిటీ 6100+ ద్వారా అంతరాయం లేని, సమర్థవంతమైన పనితీరును అందిస్తుంది.

## 'మిస్ టీన్ ఇండియా వాషింగ్టన్-2023'గా
# విజేతగా తెలుగు అమ్మాయి గడ్డం శ్రీయ

● మిస్ టీన్ ఇండియా ఫిలాంత్రపీ యూనివర్స్ 2023 పోటీల్లోనూ విజేతగా నిలిచిన టీనేజర్ ● ఇటీవల జరిగిన 11వ ప్రపంచ మహిళా ఉత్సవ పోటీల్లో అందాల కిరీటాలు ● ఐసీఎస్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శ్రీయ

న్యూయార్క్ : మిస్ టీన్ వాషింగ్టన్-2023 విజేతగా తెలుగు అమ్మాయి గడ్డం శ్రీయ నిలిచింది. మిస్ టీన్ ఇండియా ఫిలాంత్రపీ యూనివర్స్ 2023 పోటీల్లోనూ ఆమె అందాల కిరీటాన్ని దక్కించుకుంది. ఇటీవల జరిగిన 11వ ప్రపంచ మహిళా ఉత్సవ పోటీల్లో శ్రీయ మెరిసింది. కాగా రెడ్మండ్‌లోని ఇంటర్నేషనల్ కమ్యూనిటీ స్కూలు (ఐసీఎస్)లో శ్రీయ 8వ తరగతి చదువుతోంది.



## దేశంలో కొత్తగా
# 322 కరోనా కేసులు

● మొత్తం కేసులు 3742 ● కేరళలో ఇద్దరు మృతి ● కోలుకున్నవారి శాతం 97.9



న్యూఢిల్లీ : దేశంలో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో కొత్తగా 322 కేసులు నమోదు కాగా, ఒకరు మృతి చెందినట్లు కేంద్ర కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ తాజా గణాంకాలు వెల్లడించాయి. కొత్త కేసులతో మొత్తం కొవిడ్ కేసుల సంఖ్య 3,742కు చేరింది. కేరళలో అత్యధికంగా 128 కేసులు, కర్నాటకలో 96, మహారాష్ట్రలో 35 కేసులు నమోదు అయ్యాయి. ఇదే సమయంలో ఢిల్లీలో 16 కొత్త కేసులు నమోదు అయ్యాయి. కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం, ఇండియాలో కొవిడ్‌తో ఇంత వరకు మరణించిన వారి సంఖ్య 4,635కు చేరింది. 3,657 మంది అంటే 97.9 శాతం మంది కోలుకున్నారు. యాక్టివ్ కేసుల సంఖ్య 450గా (1.2 శాతం) ఉంది. ఒక్క శనివారంనాడే కేవలం 24 గంటల్లో కొవిడ్ కేసులు ఇబ్బడిముబ్బడిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. అత్యధిక కేసులు కేరళలో నమోదు అయ్యాయి. మొత్తం 423 కేసులు నమోదు కాగా, కేరళలో 266, పొరుగున ఉన్న కర్ణాటకలో 70 కేసులు నమోదు అయ్యాయి.

కేరళలో ఇద్దరు మృతి చెందగా, దేశంలో 3,420 కోవిడ్ యాక్టివ్ కేసులు నమోదు అయ్యాయి. కొవిడ్ కొత్త వేరియంట్ వెలుగు చూడడం ఒక వైపె కలవరం కలిగిస్తుండగా, ప్రస్తుతం ఎటువంటి ఆందోళనా అవసరం లేదని డబ్ల్యూహెచ్‌ఏ మాజీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ సౌమ్య సోమనాథన్ తెలిపారు. ఇది వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్ అని, ఆందోళన కలిగించే వేరియంట్ కాదని ఆమె చెప్పారు. అయితే, ప్రజలు తగినన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# జనవరి 22న రామమందిర ప్రారంభోత్సవం

● అయోధ్య ఆలయ ఓపెనింగ్ షెడ్యూల్ విడుదల ● 16న మహా పూజతో కార్యక్రమాలు మొదలు ● 22న దేవ ప్రాణ్ ప్రతిష్ఠ (ప్రతిష్ఠాపన)



అయోధ్య : జనవరి 22న జరగనున్న అయోధ్య రామ మందిర ప్రతిష్ఠాపనకు వారణాసికి చెందిన 86 ఏళ్ల వేద పండితుడు పండిట్ లక్ష్మీకాంత్ మధురనాథ్ దీక్షిత్ అధ్యక్షత వహించనున్నారు. ఆసక్తికరంగా, 1674లో ఛత్రపతి శివాజీ పట్టాభిషేకానికి దీక్షిత్ దగ్గరి సంబంధం ఉంది, ఇది భారతదేశానికి దాదాపు 350 సంవత్సరాల క్రితం జరిగిన ఒక ముఖ్యమైన చారిత్రక సంఘటన అని ఒక ఆంగ్ల దినపత్రికలో ఒక నివేదిక పేర్కొంది. వైదిక ఆచారాల పురాతన సంప్రదాయాలలో పండితుడు, పండిట్ లక్ష్మీకాంత్ మధురనాథ్ దీక్షిత్ తన వంశాన్ని 17వ శతాబ్దానికి చెందిన ప్రఖ్యాత కాశీ పండితుడు గాగా భట్ నుండి గుర్తించవచ్చు. స్వతంత్ర మరాఠా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ, హైందవి స్వరాజ్య నాయకుడిగా శివాజీ అధిరోహణకు అధ్యక్షత వహించడంలో గాగా భట్ కీలక పాత్ర పోషించారు. జనవరి 16 నుండి, పండిట్ లక్ష్మీకాంత్ మధురనాథ్ దీక్షిత్ వేదాలలోని అన్ని శాఖలలో ప్రావీణ్యం ఉన్న 121 మంది ఇతర పండితులతో పాటు కాశీకి చెందిన 40 మందికి పైగా ఆచారాలను నిర్వహిస్తారు. ఈ వేడుకలు సరిగ్గా ఏడు రోజుల తరువాత రామ్ లల్లా దేవతా ప్రతిష్ఠతో ముగుస్తాయి.

ఆచారాల షెడ్యూల్ ఇక్కడ ఉంది:

జనవరి 16 : ఈ తేదీన, లక్ష్మీకాంత్ నేతృత్వంలోని వేద పండితులతో సర్వ ప్రాయశ్చిత్ హోమం, దశవిధ్ స్నానం వంటి ఆచారాలను పర్యవేక్షిస్తూ 'మహా పూజ' నిర్వహిస్తారు.

జనవరి 17: ఈ రోజు జలయాత్ర, తీర్థం, కలశ పూజ వంటి ఆచారాలను కలిగి ఉంటుంది, తరువాత కలశ యాత్ర ఉంటుంది.

జనవరి 18: ప్రధాన సంకల్పం, గణేశంబికా పూజ, మండప ప్రవేశం, యజ్ఞభూమి పూజతో సహా ముఖ్యమైన ఆచారాలు జరుగుతాయి.

జనవరి 19: ఈ రోజు దేవతా పూజ, వేదాలలోని అన్ని శాఖల పఠనం, అధివాసన్, కుండ్ పూజన్, హవనానికి సహజ అగ్ని, జలధివాస్ (విగ్రహాన్ని నీటిలో ముంచడం), ఇతర పూర్వాభిషేక ఆచారాలు జరుగుతాయి.

జనవరి 20: వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ రోజు ఆలయంలో వాస్తు పూజ నిర్వహిస్తారు.

జనవరి 21: రామ్ లల్లా విగ్రహం వివిధ పుణ్యక్షేత్రాలు, పవిత్ర నదుల నుండి నీటితో స్నానం చేయబడుతుంది, తరువాత మహా పూజ, నగర భ్రమణ్ (విగ్రహాన్ని నగరం గుండా తీసుకువెళ్లడం) జరుగుతుంది. తదనంతరం, శయ్యాధివాసులు, తత్వన్యులు, మహనీయులు, ఇతర కర్మల కోసం విగ్రహాన్ని యజ్ఞ మండపానికి తీసుకురానున్నారు.

జనవరి 22: ఈ రోజు మధ్యాహ్నం దేవ ప్రాణ్ ప్రతిష్ఠ (ప్రతిష్ఠాపన), తరువాత మహా పూజన్, ఆరతి, పూర్ణాహుతి జరుగుతుంది.

# ఇంట్లో దూషిస్తే అట్రాసిటీ యాక్ట్ వర్తించదట!

● అలహాబాద్ కోర్టు తీర్పు ● పబ్లిక్ ప్లేస్‌లో కులం పేరుతో దూషించినప్పుడే ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తిస్తుందన్న కోర్టు ● స్కూలు ఓనర్‌పై దాఖలైన కేసు కొట్టేసిన లక్నో బెంచ్ ● 1989 యాక్ట్ ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో అవమానించడం నేరమని జడ్జి వ్యాఖ్య



లక్నో : బహిరంగ ప్రదేశంలో కులం పేరుతో దూషించడం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నేరం. అయితే, నాలుగు గోడల మధ్య, ఇతరులు ఎవరూ లేని చోట కులం పేరుతో తిట్టడం ఈ యాక్ట్ కిందకు రాదని అలహాబాద్ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ మేరకు ఒక కాలేజ్ యజమానిపై నమోదు చేసిన అట్రాసిటీ కేసు చెల్లదని పేర్కొంది. బాధితుడి ఫిర్యాదు ప్రకారం ఈ ఘటన ఆఫీసులోని చాంబర్‌లో జరిగిందని, అక్కడ ఇతరులు ఎవరూ లేరని గుర్తు చేసింది. బహిరంగ ప్రదేశాల్లో బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అవమానాలకు గురి కాకుండా కాపాడడమే అట్రాసిటీ యాక్ట్ ఉద్దేశమని, అందువల్ల ఈ కేసులో అట్రాసిటీ యాక్ట్‌లోని సెక్షన్ 3(1)(ఎస్) వర్తించదని స్పష్టం చేసింది. కేసు వివరాలు... ఉత్తర ప్రదేశ్‌లోని ఒక స్కూలులో 12వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు పరీక్షలో ఫెయిలయ్యారు. దీనితో పిల్లలకు సరిగా చదువు చెప్పడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు ముందు ఆందోళనకు దిగారు. ఈ వివాదాన్ని పరిష్కరించుకునేందుకు సదరు స్కూలు యజమాని తమకు రూ. 5 లక్షలు ఇవ్వజూపాడని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పారు. మాట్లాడేందుకు పిలిచి తన క్యాబిన్‌లో కులం పేరుతో దూషించాడని ఒక విద్యార్థి తండ్రి ఆరోపించాడు. స్కూలు యజమాని తీరుతో ఆవేదన చెందిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి యజమానిని కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ కేసును అలహాబాద్ హైకోర్టులోని లక్నో బెంచ్ విచారించింది. ఈ కేసుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ వర్తించదని తాజాగా తీర్పు వెలువరించింది.

# తెలంగాణ విధ్వంసకారుడు కేసీఆర్!

● టీజీటీఏ సదస్సులో ఆకునూరి మురళి ● రెవెన్యూ రికార్డులను ధ్వంసం చేశారు : ప్రొ.కోదండరాం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేసీఆర్ ఉద్యమకారుడు కాదని.. తెలంగాణ విధ్వంసకారుడని విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళీ ఆరోపించారు. రాష్ట్రం ఆర్థిక వ్యవస్థను, విద్యా వ్యవస్థను, రెవెన్యూ వ్యవస్థను, టీఎస్పీఎస్సీని, గ్రామ పరిపాలనను, ఇలా అన్ని రకాల వ్యవస్థలను విధ్వంసం చేసిన మహానుభావుడు కేసీఆర్గా తెలిపారు. జిల్లాలల్లో కలెక్టర్లను రియల్టర్లుగా మార్చిన ఘనత కూడా కేసీఆర్కే దక్కుతుందన్నారు. జిల్లాలలో అత్యధికంగా అవినీతికి పాల్పడే కలెక్టర్లను తీసుకొచ్చి హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలలో పోస్టింగులు ఇచ్చి దోపిడీకి పాల్పడ్డారని మండిపడ్డారు. చివరకు ఎమ్మెల్యేలు సైతం దొంగలుగా మారి దోచుకున్నారని ఆరోపించారు. చివరకు రెవెన్యూ అధికారులను అవినీతి పరులుగా ముద్ర వేయడం ఎంత వరకు సరైందని ప్రశ్నించారు. తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ బలోపేతంకై చర్చా కార్యక్రమం జరిగింది. తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకునూరి మురళీ, ప్రొ.కోదండరాం, భూ చట్టాల నిపుణులు ఎం.సునీల్కుమార్, ప్రొ.జానయ్య, ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నేత అశ్వత్థామరెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 25వేల జూనియర్ అసిస్టెంట్ల నియామకంతో గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని వి.లచ్చిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. పరిపాలనా వికేంద్రీకరణ చేసి గ్రామస్థాయిలోనే అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించేలా వ్యవస్థను రూపొందించాలన్నారు. జిల్లాలు పెరిగినప్పటికీ ఉద్యోగుల సంఖ్య పెరగలేదన్నారు. ఉద్యోగుల సంఖ్యను పెంచడంతో పాటు ఇతర విభాగాలకు బదిలీ చేసిన వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను అదే హోదాలో రెవెన్యూ శాఖకు రప్పించి గ్రామ స్థాయిలో పాలనను పటిష్టం చేయాలన్నారు.

రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలన చేయలేదని.. రాజకీయ అవినీతికి పాల్పడ్డారని ఆకునూరి మురళీ ఆరోపించారు. అవినీతి, అక్రమాలతో సంపాదించిన డబ్బుతో దేశాన్నే కొనేయాలని కలలు కన్నట్టుగా తెలిపారు. గ్రామ స్థాయిలోనే రైతుకు అన్ని రకాల సేవలను అందించాలన్నారు. ఇందుకోసం పటిష్టమైన గ్రామ పాలనా వ్యవస్థను రూపొందించాలన్నారు. మన రాష్ట్రంను మనమే రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త దొంగలు తయారవ్వకుండా చూసుకోవాలని సూచించారు.

**కేసీఆర్ సొంతానికే రెవెన్యూ చట్టంలో మార్పు: ప్రొ.కోదండరాం:**

న్యాయాన్ని పక్కన పెట్టి, సొంత అవసరాల కోసం చట్టాలను తయారు చేస్తే ఎలా ఉంటుందో అదే ధరణి అని ప్రొ.కోదండరాం పేర్కొన్నారు. చట్టాలను కూడా తనకు అనుకూలంగా మార్చుకున్నారన్నారు. ఎప్పుడూ కూడా ఇలాంటి విధ్వంసం చూడలేదన్నారు. ఏదైనా చట్టం తయారు చేస్తే పేదలకు సత్వర న్యాయం జరుగాలి. కానీ దీనికి భిన్నంగా గత ప్రభుత్వంలో తన సొంతానికే రెవెన్యూ చట్టంలో మార్పులు తెచ్చారంటూ కేసీఆర్పై మండిపడ్డారు. చివరకు ఉన్న భూ రికార్డులను సైతం విధ్వంసం చేశారన్నారు. కేవలం వారికి మాత్రమే కావాల్సినవి రాసుకున్నారని ఆరోపించారు. మిగతా జరిగిన తప్పులకు రెవెన్యూ వారికి శిక్షలు విధించడం ఎంత వరకు సరైందంటూ ప్రశ్నించారు. వీఆర్‌ఓ, వీఆర్‌ఏల నుంచి కనీసం అభిప్రాయం కూడా తీసుకోకుండా రెవెన్యూకు దూరం చేశారన్నారు. వారు సింహాసనం అడగలేదని.. ఫాంహౌస్లో భాగం అడగలేదన్నారు. అధికారులు పాలకుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.

**చిక్కులు లేని భూమి హక్కులు దక్కాలి ఎం.సునీల్‌కుమార్:**

భూమి అంటే తెలంగాణ.. తెలంగాణ అంటే భూమి అని ప్రధానమైన భూ సమస్యను తీర్చకుండా ఏది కూడా పరిష్కారం కాదని భూమి సునీల్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ దేశాలలో భూ సమస్యలు లేని దేశాలు మాత్రమే అభివృాఎద్ధి చెందుతున్నట్టుగా తెలిపారు. భూ పరిపాలన గ్రామ స్థాయిలో ఉండాలన్నారు. భూమి హక్కులకు గ్యారంటీ కూడా గ్రామస్థాయిలోనే ఇవ్వాలన్నారు. భూమి హద్దుల స్పష్టంగా, హక్కుల కల్పించే పత్రాలు పక్కాగా, హక్కుల మార్పిడి వెంటనే జరిగే వ్యవస్థ ఉండాలన్నారు. చిక్కులు వస్తే గ్రమా స్థాయిలోనే పరిష్కారం కావాలన్నారు. ఇప్పటి వరకు భూమి హక్కులకు ప్రభుత్వమే గ్యారంటీ ఇవ్వాలన్నారు. దస్తావేజుల రిజిస్ట్రేషన్ కాదు.. హక్కులకు రిజస్ట్రేషన్ కావాలన్నారు. పక్కనే ఉన్న ఏపీలో ఈ దిశగా చట్టం కూడా చేసుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం నేతలు రమేష్ రాథోడ్, కె.రామకృాఎష్ణ, ఎన్ ఆర్ సరిత, టీజీటీఏ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి ఎస్పీఆర్ మల్లేష్కుమార్, నేతలు ఉమాశంకర్, పూల్సింగ్, రమేష్ పాక, ఆరేటి రాజేశ్వర్, వివిధ ఉద్యోగ సంఘాల నేతల ఉపేంద్రరావు, సత్యనారాయణ, పద్మ, రెవెన్యూ ఉద్యోగ సంఘాల మాజీ నేతలు, విశ్రాంత అధికారులు లక్ష్మయ్య(ట్రెసా), రవీందర్బాబు, శ్రీనివాసరావు, మధుసూదన్, రాజారావు, తదితరులు పాల్గొని మాట్లాడారు.

# కాశ్మీర్‌లో ఘాతుకం

● మసీదులో మాజీ పోలీస్ అధికారిని హత్య చేసిన ఉగ్రవాదులు ● మసీదులో అజాన్ ప్రార్థనల సమయంలో ఘటన ● రెండు రోజుల క్రితం సైనిక కాన్వాయ్‌పై దాడి



శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరొక సారి రెచ్చిపోయారు. బారాముల్లా జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారి మొహమ్మద్ షఫీని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఆదివారం ఒక మసీదులో ఆజాన్ ఇవ్వడానికి వెళ్లిన రిటైర్డ్ ఎస్ఎస్పీని కాల్చి చంపారు దుండగులు. గంట్‌ముల్లా గ్రామంలోని షీరి ప్రాంతంలో ఉన్న మసీదులో షఫీపై గుర్తు తెలియని సాయుధులు కాల్పులు జరపడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కాల్పులు జరిపిన తరువాత అనుమానిత ఉగ్రవాదులు అక్కడి నుంచి పారిపోయారు. మసీదుపై కూడా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. భద్రత బలగాలు హుటాహుటిని అక్కడకు చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ పోలీస్ శాఖలో ఎస్ఎస్పీగా షఫీ పని చేసినట్లు గుర్తించారు. పోలీసు అధికారిని తామే కాల్చి చంపినట్లు ఇంత వరకు ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించ లేదు. రాజోరి సెక్టార్‌లో ఎల్‌ఓసి వెంబడి ఉగ్రవాదులు గత గురువారం జరిపిన దాడిలో నలుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయిన క్రమంలో తాజా ఘటన చోటు చేసుకోవడం కలకలం సృష్టిస్తోంది.

# తెలంగాణలో ఏడుగురు సీనియర్ అధికారుల బదిలీ

● తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పాటు ● తాజాగా ఆరుగురు ఐఏఎస్ లు, ఒక ఐపీఎస్ బదిలీ ● ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చాక కీలక స్థానాల్లో ఉన్న అధికారులకు స్థాన చలనం కలుగుతోంది. తాజాగా ఏడుగురు సీనియర్ అధికారులను బదిలీ చేశారు. బదిలీ అయిన వారిలో ఆరుగురు ఐఏఎస్ లు కాగా, ఒకరు ఐపీఎస్ అధికారి. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా ఉన్న భారతి హోలికెరిని జీఏడీకి బదిలీ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా గౌతమ్ పొత్రును నియమించారు. ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శిగా శ్రుతి ఓజా, ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ గా ఈవీ నరసింహారెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ గా డీఎస్ చౌహాన్, రవాణా శాఖ కమిషనర్ గా జ్యోతి బుద్ధప్రకాశ్ ను నియమించారు. ఆబ్కారీ శాఖ కమిషనర్ గా ఇ.శ్రీధర్ ను నియమించారు. ఆయనకు టీఎస్ఐఐసీ ఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ శాంతికుమారి బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.

# పేద విద్యార్థినికి ఆర్థిక సాయం చేసిన కేటీఆర్

● తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన పేద మహిళ అన్నపూర్ణ ● కుమార్తెను చదివించేందుకు ఇబ్బంది పడుతున్న మహిళ ● రూ.1 లక్ష సాయం అందించిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఓ పేద విద్యార్థినికి చేయూతనందించారు. ఖమ్మం జిల్లా ఇల్లెందు పట్టణానికి చెందిన అన్నపూర్ణ ఓ పేద మహిళ. కుమార్తెను చదివించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేసీఆర్, కేటీఆర్ ను కలవడానికి ఆమె హైదరాబాద్ వచ్చారు. అన్నపూర్ణ పరిస్థితి గురించి తెలుసుకున్న కేటీఆర్ చలించి పోయారు. ఆమె కుమార్తెకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అప్పటికప్పుడు అన్నపూర్ణకు సొంతంగా రూ. 1 లక్ష అందించారు. కుమార్తెను బాగా చదివించాలని సూచించారు. కేటీఆర్ నుంచి ఆర్థికసాయం అందుకున్న అన్న పూర్ణ ఆయనకు కృాఎతజ్ఞతలు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో పంచుకుంది. అన్నపూర్ణను ప్రజాదర్బార్ పొమ్మంటే బీఆర్ఎస్ పార్టీ ఆదుకుందని తెలి పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారం రోజుల పాటు హడావిడి చేసిన ప్రజాదర్బార్ కేవలం ప్రచారానికే పరిమితమైనట్టు కనిపిస్తోందని బీఆర్ఎస్ విమర్శించింది

## తిరుమల సమాచారం

# శాస్త్రోక్తంగా వైకుంఠ ద్వాదశి చక్రస్నానం



తిరుమల మేజర్ న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. ముందుగా శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ను శ్రీవారి ఆలయం నుండి శ్రీ భూవరాహస్వామివారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. శ్రీవారి పుష్కరిణిలో ఉదయం 4.30 నుండి 5.30 గంటల నడుమ స్నపన తిరుమంజనం, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నాన మహోత్సవం వైభవంగా చేపట్టారు. శ్రీస్వామి పుష్కరిణి తీర్థంలో చక్రస్నాన సుముహూర్తాన స్నానమాచరించిన వారికి తిరుమల శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల పుణ్యతీర్థ స్నానఫలం దక్కుతుందని పురాణాల ప్రాశస్త్యం. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# త్వరలో దేశవ్యాప్త పర్యటన

● పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి ● బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి ● ఈ నెల 26న చిత్తూరులో బి.సి మహాసభ ● రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పార్లమెం టులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50% రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు చిత్తూరు మదనపల్లిలో వేలాదిమందితో బీసీల బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యాతిథిగా ఆర్. కృాఎష్ణయ్య పాల్గొ న్నారు. తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, రాజస్థాన్, మహా రాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలలో పర్యటించి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించారు. బీసీలు పార్టీలక తీతంగా బలమైన బీసీ ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు. త్వరలోనే దేశవ్యాప్త పర్యటన చేస్తాను అని అన్నారు. ఆర్. కృాఎష్ణయ్య మాట్లాడుతూ ఈ దేశంలో గత 75 సంవత్సరాల గా పాలించిన కేంద్ర ప్రభు త్వాలు బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాట ఇవ్వలేదు. ఉద్యోగ రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదు ఇది ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి కానీ 70 సంవత్సరాలు గడిచిన వాటా ఇవ్వడం లేదు. బి.సి లంటే ఉత్పత్తి కులాలు. దేశ సంపద సృాఎష్టిస్తున్నారు. కాని సంపద అనుభవించే హక్కు లేదు. అవకాశం లేదు. పన్నులు కట్టే దేశ బడ్జెట్ ఇస్తున్నారు. కాని బడ్జెట్ లో కనీస వాటా లేదు. ఓట్లు వేసి అధికారం ఇస్తున్నారు. కాని అధికారులు బి.సి లకు వాటా ఇవ్వడం లేదు. ఈ దేశం లో బి.సిలకు ఇలా అన్యాయం జరుగుతుందన్నారు. ఇది ప్రజాస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావ లసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలి. బి.సి లకు రాజ్యాం గబద్ధమైన హక్కులు-వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిధ్యం లేదంటే బి.సి లకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలువుతుంది.

బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ - పార్లమ్మెటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారు. ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అందిచేస్తున్నారని విమర్శిం చారు. త్వరలో సేకరించి బోయే జనాభా గణనలో కులాల వారిగా బీసీ జనాభా గణన చేయాలని సమా వేశం కోరింది. ఎస్సీ/ఎస్టీల జనాభా ను కులాల వారిగా సేకరిస్తున్నారు. బీసీల జనాభా సేకరించడానికి అభ్యంతరాలు ఏమిటి? చట్టపరమైన, న్యాయపరమైన అవరోధాలు ఏమీ లేవు. పులులు తదితర జంతువుల లెక్కలు ఉన్నాయి. కానీ బిసి జనాభా లెక్కలు చేయాలంటే అనేక అభ్యంతరాలు చెబుతున్నారు. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరగబడతారని హెచ్చరించారు.



# నేడు లోకాన క్రీస్తు జనియించె











**క్రిస్మస్ అంటే క్రీస్తు జన్మించిన రోజు. బైబిల్‌లోని లేఖనాల ప్రకారం ఏసుక్రీస్తు 20 23 సంవత్సరాల క్రితం డిసెంబర్ 25న పరలోకం నుంచి ఈ లోకానికి వచ్చినట్లు క్రైస్తవులు విశ్వాసం. అందుకే ఏటా డిసెంబర్ 25న క్రైస్తవులు పండుగగా చేసుకుంటారు. ఏసుక్రీస్తు పుట్టుకను జ్ఞానులు నడిపించిన నక్షత్రాన్ని సూచనగా క్రిస్‌మస్ పండుగ రోజున ప్రతి ఇంటిపై క్రీస్తు జననాన్ని తెలియజేస్తు నక్షత్రాలను ఏర్పాటు చేస్తారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు యేసు జన్మ వృత్తాంతం విన్నారు. కానీ తెలిసిన కథలో ఇంకా ఎక్కువ ఉందా అని మీరు ఎప్పుడైనా ఆలోచిస్తున్నారా? బైబిల్ యేసు జననాన్ని వివరంగా నమోదు చేసింది కాబట్టి, ఆ సంఘటనకు లోతైన అర్థం ఉందా? యేసు జననం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి మేము కొత్త నిబంధన పునరుద్ధరణ వెర్షన్ నుండి వచనాలు యేసు పట్ల మనకున్న ప్రేమను పెంచుతుంది మరియు ఆయన పట్ల మన ఆరాధనను మెరుగుపరుస్తుంది.

క్రిస్టమస్ అంటే దేవాది దేవుడు మానవుడుగా భువికి ఏతెంచడం, సర్వశక్తుడు, సర్వాంతర్యామి ఒక మనిషిగాపుట్టడవే



### లూకా 2

ఆ దేశములో కొందరు గొఱ్ఱల కాపరులు పొల ములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొను చుండగా, ప్రభువు దూత వారియొద్దకు వచ్చి నిలి చెనుబీ ప్రభువు మహిమ వారిచుట్టు ప్రకాశించినందున, వారు మిక్కిలి భయపడిరి. అయితే ఆ దూతభయ పడకుడిబీ ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయు చున్నానుబీ దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు.

భయముతో ఉన్న మానవాళికి సంతోషము ఇవ్వటానికి, పాపమునుండి విడుదల ఇచ్చుటకు..

పాత నిబంధనలో ప్రవచించారు మరియు కొత్త నిబంధనలో నెరవేరింది.

క్రీస్తుకు సుమారు 700 సంవత్సరాల ముందు, పాత నిబంధనలో యేసు పుట్టుకకు సంబంధించిన ప్రవచనం నమోదు చేయబడింది.

**యెషయా 7:14** "కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును."

In the beginning... **Gen 1:26 దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదముబీ వారుసముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను. Gen 12:21the Angel of the Lord%µµ %in his sudden confrontation with Sarahs maidservant, Hagar.**

**Exo 12:21 క్రీస్తు అమాయకత్వం మరియు స్వచ్ఛతను తెలియజేయడానికి పాత నిబంధన ప్రవచనాలలో గొర్రెపిల్ల యొక్క చిత్రం పదేపదే కనిపిస్తుంది. "ఇశ్రాయేలీయులు ఈజిప్ట నుండి పారిపోవడానికి సిద్ధపడగా, మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసి, మరణం నుండి మనలను రక్షించే క్రీస్తు మన కోసం పరిపూర్ణమైన త్యాగానికి సూచనగా దేవుడు పస్కాను" ఏర్పాటు చేశాడు.**

**BC 1000...Psalms 22 1 నా దేవా నా దేవా, నీవు నన్నేల విడనాడితివి? నన్ను రక్షింపక నా ఆర్తధ్వని వినక నీవేల దూరముగానున్నావు? 2నా దేవా, పగలు నేను మొఱ్ఱపెట్టుచున్నాను రాత్రివేళను నేను మౌనముగా నుండుట లేదు అయినను నీవు నా కుత్తరమియ్యకున్నావు. 6నేను నరుడను కాను నేను పురుగును నరులచేత నిందింపబడినవాడను ప్రజలచేత తృణీకరింపబడిన వాడను.**

**7నన్ను చూచువారందరు పెదవులు విరిచి తల ఆడిం చుచు నన్ను అపహసించుచున్నారు.**

**16కుక్కలు నన్ను చుట్టుకొని యున్నవి దుర్మార్గులు గుంపుకూడి నన్ను ఆవరించియున్నారువారు నా చేతులను నా పాదములను పొడిచియున్నారు.**

**17నా యెముకలన్నియు నేను లెక్కింపగలను వారు నిదానించుచు నన్ను తేరి చూచుచున్నారు**

**18నా వస్త్రములు వారు పంచుకొనుచున్నారు నా అంగీకొరకు చీట్లు వేయుచున్నారు.**

ఇవన్నీ యేసు క్రీస్తును గురించి ఆయన పుట్టుకను గురించి ముందుగానే ప్రవచించబడిన భాగములు.

కొత్త నిబంధన యేసు జన్మ వృత్తాంతంతో ప్రారంభమవుతుంది.

**మత్తయి 1:18వ వచనం, యెషయా 7:14**లో ప్రవచించిన కన్యక జన్మ ఎలా నెరవేరిందో చెబుతోంది:

"యేసు క్రీస్తు జననవిధ మెట్లనగా, ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మవలన గర్భవతిగా ఉండెను."

**1. యేసు రక్తమాంసాలతో బిడ్డగా జన్మించినప్పటికీ, అతని మూలం పవిత్రాత్మ.**

"క్రీస్తు మేరీకి జన్మించినప్పటికీ (వ. 16ఆమెయందు క్రీస్తు అనబడిన యేసు పుట్టెను), అతను పరిశుద్ధాత్మ బిడ్డ. క్రీస్తు జననం నేరుగా పరిశుద్ధాత్మ (వ. 20ఆమె పరిశుద్ధాత్మవలన గర్భవతిగా ఉండెను). అతని మూలకం దైవికమైనది . కన్య మేరీ ద్వారా అతను మాంసాన్ని మరియు రక్తాన్ని ధరించాడు, మానవ స్వభావాన్ని, మాంసపు రూపాన్ని (రోమా. 8:3 దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి), మనుష్యుల పోలికను (ఫిలి. 2:7 మనుష్యుల పోలికగా పుట్టి)."

**మత్తయి 1:20 యేసు మూలం గురించి మనకు మరింత చెబుతుంది:**

"అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటక

"దేవుడు మొదట తన ఆత్మ ద్వారా మరియలో జన్మించాడుబీ గర్భం దాల్చిన తర్వాత, అతను, మానవ స్వభావంతో, దైవత్వం మరియు మానవత్వం రెండింటినీ కలిగి ఉన్న దైవ-మానవుడిగా జన్మించాడు . ఇది క్రీస్తు యొక్క మూలం." ఈ రెండు వచనాలు, మత్తయి 1:18 మరియు 20, యేసుక్రీస్తు జననం సాధారణ మనిషి సాధారణ జననం కాదని మనకు చూపుతున్నాయిబీ అది భగవంతుని యొక్క అసాధారణ అవతా రం. జీసస్ జననం ఒక దైవిక మరియు మానవుడు అయిన అద్భుతమైన వ్యక్తి యొక్క పుట్టుక.

**2. యేసు మరియు ఇమ్మాన్యుయేల్**

**మత్తయి 1:21-23** ఈ అమూల్యమైన, అద్వితీయమైన వ్యక్తి యొక్క రెండు పేర్లను చెబుతుంది,"తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు. అని ప్రభువు తన ప్రవక్తద్వారా పలికిన మాట నెరవేరు నట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము."

యేసు మరియు ఇమ్మాన్యుయేల్ అనే రెండు అద్భుతమైన పేర్లు మనకు ప్రాముఖ్యతనిస్తాయి. గమనికల సహాయంతో ఈ పేర్లను అన్వేషిద్దాం.

**21వ వచనం మనకు చెబుతుంది:**

" యేసు అనేది హీబ్రూ పేరు జాషువా (సంఖ్య. 13:16 దేశమును సంచరించి చూచు టకు మోషే పంపిన మనుష్యుల పేళ్లు ఇవి. మోషే నూను కుమారుడైన హోషేయకు యెహోషువ అను పేరు పెట్టెను.)కి సమానమైన గ్రీకు పదం, దీని అర్థం యెహోవా రక్షకుడు లేదా యెహోవా రక్షణ. కాబట్టి, యేసు ఒక మనిషి మాత్రమే కాదు యెహోవా, మరియు యెహోవా మాత్రమే కాదు, యెహోవా మన రక్షణగా మారాడు. కాబట్టి, ఆయన మన రక్ష కుడు. ఆయనే మన యెహోషువా, మనలను విశ్రాంతిలోకి తెచ్చేవాడు (హెబ్రీ. 4:8బీ మత్త. 11:28-29), అతడే మనకు మంచి భూమి."

మనిషి పతనం కారణంగా , మానవులందరికీ రక్షకుడు అవసరం ఈ రక్షకుడు యేసు, ఆయనే స్వయంగా యెహోవా, దేవుడు. %మన పాపాల నుండి మనలను రక్షించేది దైవ-మానవుడైన యేసు ఒక్కడే.

మనం యేసు నామాన్ని పిలిచినప్పుడల్లా ఆయన రక్షణను ఆనందించవచ్చు .

యేసు పేరు ఎంత విలువైనది!

**23వ వచనంలో ఇమ్మాన్యుయేల్ పేరుపై 2 మరియు 3 గమనికలు ఇలా చెబుతున్నాయి:**

"యేసు అనేది దేవుడు ఇచ్చిన పేరు, అయితే ఇమ్మాన్యుయేల్ అంటే మనతో దేవుడు అని అర్థం, మనిషి అతన్ని పిలిచిన పేరు. రక్షకుడైన యేసు దేవుడు మనతో ఉన్నాడు. ఆయన దేవుడు, మరియు ఆయన మన మధ్య నివసించడానికి అవతరించిన దేవుడు (యోహాను 1:14 ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్యసంపూర్ణు డుగా మనమధ్య నివసించెనుబీ తండ్రివలన కలిగిన అద్వి తీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి). ఆయన దేవుడు మాత్రమే కాదు మనతో ఉన్న దేవుడు. "

"క్రీస్తు ఇమ్మాన్యుయేల్‌గా ఆయన భూమిపై ఉన్నప్పుడు మనతో ఉండటమే కాదు, ఆయన ఆరోహణ మైనప్పటి నుండి, మనం ఆయన నామంలోకి సమీకరించబడినప్పుడల్లా మనతో ఉన్నాడు (Matt.18:20 ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉ ందునని చెప్పెను). అంతేగాక, యుగసమాప్తి వరకు (%మీఫ్%.28:20 నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించి తినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.) ఆయన అన్ని రోజులు మనతో ఉంటాడు.

మన రక్షకుడైన యేసు ఇమ్మాన్యుయేల్ బీ ఆయన ఎల్లవేళలా మనతో ఉన్న దేవుడు . ఇది ఎంత ఓదార్పునిస్తుంది మరియు ప్రోత్సాహకరంగా ఉంది! అతను ఎల్లప్పుడూ, ప్రతిచోటా మరియు ప్రతి పరిస్థితిలో మనతో ఉంటాడు. మనల్ని రక్షించి, ఎప్పటికీ మనతోనే ఉంటాడు. మనలను రక్షించడానికి, దేవుడు ఒక అద్భుతమైన పని చేసాడు. శాశ్వతమైన దేవుడు సమీపించదగిన వ్యక్తి అయ్యాడు మరియు పడిపోయిన మానవాళి మధ్య భూమిపై పరిపూర్ణమైన, పాపరహితమైన జీవితాన్ని గడిపాడు. ఎంత నిగూఢమైన మరియు ఆశ్చర్య కర మైన వాస్తవం! దైవ-మానవుడిగా, అతను తన ప్రేమ దయతో మానవాళిని చేరుకు న్నాడు. ప్రజలను చీకటి నుం డి వెలుగులోకి తీసుకు రావడానికి అతను నీతి మరియు సత్యపు మాటలు చెప్పాడు.

అప్పుడు మాంసము మరియు రక్తము తో కూడిన శరీరంలో, యేసు మన పాపాల కోసం సిలువపై మర ణాన్ని అనుభవించాడు. ఆయన మన కొరకు విమోచనను సాధిం చాడు మరియు ఆయనను విశ్వసించడం ద్వారా మనము మన పాపాల నుండి శుద్ధి చేయబడతాము మరియు శాశ్వతమైన తీర్పు నుండి విముక్తి పొందాము.

అయితే అంతే కాదు. మనము ఆయనను విశ్వసించినప్పుడు, పునరుత్థానమైన క్రీస్తును మనలోనికి జీవమిచ్చు ఆత్మగా పొందుతాము. తన శాశ్వతమైన ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి తన ప్రణాళికలో భాగంగా, అతను మనలో నివసించడానికి మరియు ఎల్లప్పుడూ మనతో ఉండటానికి వస్తాడు .

మీరు ఇంకా రక్షకుని అందుకోకపోతే, మీరు ఇక వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఈ ప్రార్థనను హృదయపూర్వకంగా ప్రార్థించండి:

"ప్రభువైన యేసు, నీవు నిజమైన దేవుడు మరియు పరిపూర్ణమైన వ్యక్తి అని నేను నమ్ముతున్నాను. దైవత్వం మరియు మానవత్వం రెండూ ఉన్న నిజమైన మనిషిగా జన్మించినందుకు ధన్యవాదాలు. నా కోసం చనిపోవడం ద్వారా నా పాపాల నుండి నన్ను రక్షించినందుకు ధన్యవాదాలు. ప్రభూ, నేను నిన్ను ఇప్పుడే స్వీకరించాను. నాలోనికి వచ్చి నాలో జీవించు. ప్రభువా, నాతో అన్ని సమయాలలో ఉన్నందుకు ధన్యవాదాలు. ఆమెన్."


## క్రిస్మస్ తాత



క్రిస్మస్ అంటే చిన్నారులకు గుర్తుకు వచ్చిది చక్కని బహుమతులు ఇచ్చే క్రిస్మస్ తాతయ్యే. ఈ క్రిస్మస్ తాతయ్యను పశ్చిమ దేశాలవారు శాంటా క్లాజ్ అంటారు. నెత్తి మీద టోపి, తెల్లని పొడవైన గడ్డం, మీసాలు, ఎర్రటి డ్రెస్, ముఖంపై చెరగని చిరునవ్వుతో చిన్నారుల్ని ఆకట్టుకునే క్మిస్మస్ తాత అంటే చిన్నారులకు చాలా ఇష్టం. తాత అంటే చిన్నారులకు ఎప్పుడూ ఇష్టమే. క్రిస్మస్ తాత బహుమతులు కూడా ఇస్తాడు కాబట్టి చిన్నారులకు క్రిస్మస్ తాత అంటే ఇంకా ఇష్టం. చాక్లెట్లు,కేకులు,బిస్కెట్లు ఇలా ఎన్నో బహుమతులు తీసుకొచ్చే క్రిస్మస్ తాత అంటే చిన్నారులు ఎగిరి గంతులేస్తారు.

**పాస్టర్ బెన్హర్, 90523 08441**





# వ్యూహం 'జగ గర్జన' ఈవెంట్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రతిబింబిస్తూ ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ రూపొందించిన సినిమా వ్యూహం. ఈ సినిమాను రామదూత క్రియేషన్స్ బ్యానర్ లో దాసరి కిరణ్ కుమార్ నిర్మించారు. పొలిటికల్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో వైఎస్ జగన్ పాత్రలో అజ్మల్ నటించగావైఎస్ భారతి పాత్రలో మానస కనిపించనుంది. వ్యూహం సినిమా ఈ నెల 29న గ్రాండ్ గా థియేటర్స్ లోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో వ్యూహం సినిమా ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ – వ్యూహం సినిమా ఈవెంట్ విజయవాడలో చేయడం హ్యాపీగా ఉంది. ఈ సినిమా ద్వారా జగన్మోహన్ రెడ్డి గారి గురించిన నిజాలు ప్రజలకు చెప్పే ప్రయత్నం దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేస్తుండటం సంతోషకరం. ఇలాంటి గొప్ప సినిమాను అడ్డుకోవాలని కొందరు అదే పనిగా ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయాలు మాని వ్యూహం సినిమా మీద పడుతున్నారు. వ్యూహం సినిమాకు వైసీపీ నుంచి అందరి సపోర్ట్ ఉంటుంది. ప్రజలంతా ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. దర్శకుడిగా రామ్ గోపాల్ వర్మ ఎప్పుడూ సంచలనమే. ఆయన శివ సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీ శివ ముందు శివ తర్వాత అనేంత మారిపోయింది. వ్యూహం లాంటి సినిమాలు వర్మ గారు మరిన్ని తీయాలని కోరుకుంటున్నా. అన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ – నిర్మాత దాసరి కిరణ్ కుమార్, ఆర్జీవీ..ఇద్దరు తెలుగు సినిమా పరిశ్రమపై తమదైన ముద్ర వేశారు. వైఎస్ గారి మరణం నుంచి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ లో ఎలాంటి కుట్ర రాజకీయాలు సాగుతున్నాయి అనేది మనం పేపర్స్ లో చదువుతుంటాం, మాట్లాడుకుంటుంటాం.

# సాహసాల బ్యూటీ



బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ వెండి తెర సాహసాల గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోలతో సమానంగా యాక్షన్ సన్నివేశాల్లో సైతం సత్తా చాటగల నటి. సాహసోపేతమైన పాత్రల్లో తనదైన ముద్ర వేసిన నటి. బైక్ రైడింగ్..కార్ రైడింగ్ లాంటి సన్నివేశాల్లో క్యాట్ కనిపించిం దంటే? థియేటర్లో విజిల్స్ పడాల్సిందే. అమ్మడి రైడింగ్ స్పీడ్ కి ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ఇటీవలే 'టైగర్ –3' లోనూ టవల్ ఫైట్ తో ఏ రేంజ్ లో ఆకట్టుకుందో తెలిసిందే. సందీప్ వంగా సినిమా సక్సెస్ లో క్యాట్ కి క్రెడిట్ ఇవ్వాల్సిందే. తాజాగా అమ్మడు 'మేరి క్రిస్మస్' లో సైతం సాహసాలు చేసిందన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రచారంలో భాగంగా సినిమా కోసం రోడ్ ట్రిప్ లు కూడా చేసిందిట. ఆ సంగతులేంటో అమ్మడి మాటల్లోనే... 'జిందగీ నా మిలేగీ దొబారా' సినిమా సమయం లోనే నేను బండి నడపడం నేర్చుకున్నాను. ఆ సమయంలో అర్ధరాత్రి తర్వాత మోటార్ సైకిల్ తీసుకుని రోడ్లపైకి వచ్చేదాన్ని. మొదట్లో బండి నేర్చుకోవడం కోసం స్పెయిన్ లోని డుకాటీ ట్రైనింగ్ స్కూల్ కి పంపారు. తిరిగొచ్చిన తర్వాత బాంద్రాలో మా ఇంటి నుంచి యశ్ రాజ్ స్టూడియో వరకూ రైడింగ్ కి వెళ్లే దాన్ని. ఆ సమయంలో కూడా ట్రాపిక్ కారణంగా నడపడం కష్టమయ్యేది. తర్వాత నెమ్మదిగా నేర్చుకున్నాను.

# ఇంద్రుని పుత్రిక ఇంద్రజ దిగొచ్చింది!



అంతందంగా రాకుమార్తెను తలపిస్తోంది ఈ ఫోటోషూట్‌లో ముత్యాలు, ఛమ్కీల డిజైనర్ దుస్తుల్లో జాన్వీ నిజంగా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇంద్రుని పుత్రిక ఇంద్రజ దిగొచ్చింది! అతిలోక సుందరి శ్రీదేవి ఇంద్రుని కుమార్తె ఇంద్రజగా నటించి కోట్లాది మంది ప్రజల మనసులు గెలుచుకుంది. మెగాస్టార్ 'జగదేక వీరుడు అతిలోక సుందరి' సినిమాలో ఇంద్రలోకం నుంచి భూలోకానికి దిగి వచ్చే దేవాధిదేవుని పుత్రికగా మైమరిపించే నటనతో ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమాలో దేవకన్యగా శ్రీదేవిని దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు ఆవిష్కరించిన తీరు మహాదాద్భుతం. స్వర్గలోక పాలకుడు ఇంద్రుని కుమార్తె ఇంత అందంగా ఉంటుందా? అనిపించేంతగా శ్రీదేవి రూపం మైమరిపించింది. – సలార్ తో హోంబాలమ్మ గ్రామ దేవతకి రిలేషన్...! అయితే ఇప్పుడు శ్రీదేవి నటవారసత్వాన్ని ముందుకు తీసుకెళుతున్న జాన్వీ కపూర్ అందం నటనలో రోజు రోజుకు షైన్ అవుతున్న తీరు ఆకర్షిస్తోంది. జాన్వీ లుక్ కాలంతో పాటు చాలా మారుతోంది. జాన్వీ తాజా ఫోటోషూట్ అందుకు నిదర్శనం. ఒకవేళ ఇంద్రుని పుత్రిక ఇంద్రజగా మళ్లీ ఎవరు నటిస్తే బావుంటుంది? అంటే.. కచ్చితంగా జాన్వీ కపూర్ అయితే బావుంటుందని ప్రశంసించి తీరాలి. అంతందంగా రాకుమార్తెను తలపిస్తోంది ఈ ఫోటోషూట్ లో. ముత్యాలు, ఛమ్కీల డిజైనర్ దుస్తుల్లో జాన్వీ నిజంగా ఎంతో అందంగా కనిపిస్తోంది. తనను ఇలా చూశాక.. ఇంద్రుని పుత్రికగా ఇప్పుడు అర్హత సాధించింది! అంటూ ఈ ఫోటోగ్రాఫ్స్ చూశాక అభిమానులు ప్రశంసిస్తున్నారు. జాన్వీ ఒక డైమండ్ అంటూ కొందరు పొగిడేస్తున్నారు. చాలా మంది అభిమానులు లవ్–హార్ట్ ఈమోజీలను షేర్ చేస్తున్నారు.

# 27న ఈగల్ సెకండ్ సింగిల్ 'గల్లంతే'



మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం 2024లో విడుదలవుతున్న భారీ అంచనాలున్న సినిమాల్లో ఒకటి. ఇటివలే విడుదలైన ఈగల్ ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ తో సినిమాపై క్రేజ్ నెక్స్ట లెవల్ కి చేరింది. 'ఈగల్' ఫస్ట్ సింగిల్ ఊర మాస్ అంథమ్ ఆడు మచ్చా పాట చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. ఈగల్ సెకండ్ సింగిల్ 'గల్లంతే' పాటని డిసెంబర్ 27న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. సాంగ్ పోస్టర్ లో రవితేజ, కావ్య థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. ఫస్ట్ సింగిల్ మాస్ సాంగ్ అయితే సెకండ్ సింగిల్ మనసుని హత్తుకునే మెలోడీగా ఉంటుందని అనౌన్స్ మెంట్ పోస్టర్ సూచిస్తోంది. ఈగల్ లో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో అలరించనున్నారు. అనుపమ పరమేశ్వరన్ మరో కథానాయికగా నటిస్తుండగా.. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య తారాగణం.కార్తీక్ ఘట్టమనేని ఎడిటింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి మణిబాబు కరణంతో పాటు దర్శకుడు స్వయంగా స్క్రీన్ ప్లే రాశారు. టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.మణిబాబు కరణం డైలాగ్స్ అందించారు. దావ్జాండ్ సంగీత సమకూరుస్తున్నారు. శ్రీనాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్.ఈగల్ 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.

# 'భీమా' మంగళూరు షూటింగ్ షెడ్యూల్ ప్రారంభం



మాచో స్టార్ గోపీచంద్ హీరోగా ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'భీమా'. సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ఈరోజు మంగళూరులో ప్రారంభమైంది. గోపీచంద్తో పాటు ఇతర తారాగణం పాల్గొనే ఈ షెడ్యూల్లో మంగళూరులోని దట్టమైన అడవిలో ఓ సాంగ్, యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి. మాస్, యాక్షన్తో కూడిన ఈ సినిమాలో ఫ్యామిలీ ఆడియన్ని మెప్పించే అంశాలు ఉంటాయి. హై స్టాండర్డ్ టెక్నికల్, ప్రొడక్షన్ వాల్యూస్తో భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈ సినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె గౌడ సినిమాటోగ్రాఫర్ కాగా, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. రమణ వంక ప్రొడక్షన్ డిజైన్, తమ్మిరాజు ఎడిటర్. కిరణ్ ఆన్లైన్ ఎడిటర్ కాగా, అజ్జు మహంకాళి డైలాగ్స్ అందిస్తున్నారు. రామ్–లక్ష్మణ్, వెంకట్, డాక్టర్ రవివర్మ ఫైట్స్ ని కొరియోగ్రఫీ చేస్తున్నారు.


# యాక్షన్‌తో రంగంలోకి



అందాల త్రిష సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వరుసగా అవకాశాలు అందుకుంటూ నవ నాయికల్ని మించి క్రేజీ ప్రాజెక్ట్ ల్లో నటిస్తోంది. 'పొన్నియన్ సెల్వన్' ఫ్రాంచైజీతో అమ్మడి పేరు పాన్ ఇండియాలో మరింత బలంగా నాటుకుంది. దీంతో పాన్ ఇండియా ఛాన్సులు చేజిక్కించు కుంటుంది. ఈ నేపత్యంలో మాలీవుడ్ లో సైతం లాంచ్ అవుతుంది. ప్రస్తుతం అక్కడ మాలీవుడ్ స్టార్ హీరో టివినో థామస్ సరసన 'ఐడెంటిటీ' అనే చిత్రంలో నటిస్తోంది. సందీప్ వంగా తాజాగా శనివారం అమ్మడు ఈ సినిమా సెట్స్ లో అడుగు పెట్టింది. ఆరంభమే యాక్షన్ తో ప్రారంభిం చింది. హీరోతో పాటు అమ్మడు యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొంటుంది. దీంతో త్రిష రోల్ సినిమాలో యాక్షన్ కి స్కోప్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమాకి ఇద్దరు దర్శకులు పనిచేయడం విశేషం. అఖిల్ పాల్– అనాస్ ఖాన్ లు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో త్రిష ఇంతవరకూ సినిమాలు చేసింది లేదు. తెలుగు..తమిళ్ లో ఎన్నో సినిమాల్లో నటించింది. భిన్నమైన పాత్రల్లోనూ కనిపించింది. యాక్షన్ చిత్రాల జోలికి మాత్రం ఇంతవరకూ వెళ్లలేదు. తొలిసారి మాలీవుడ్ లో ఆ తరహా ప్రయత్నం షురు చేస్తుంది. మరి త్రిష యాక్షన్ రోల్ ఎలా ఉంటుందన్నది? చూడాలి. టివినో థామస్ మాలీవుడ్ లో పేరున్న హీరో. ఇటీవలే '2018' వరద బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన ఆ సినిమా తెలుగులోనూ రిలీజ్ అయి మంచి విజయం సాధించింది.

## బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్

# హీరోగా మరో మెట్టు ఎక్కిస్తుంది



శాసనసభ చిత్రంతో కథానాయకుడి గుర్తింపు తెచ్చుకున్నారు ఇంద్రసేన.పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఆ చిత్రం తన కెరీర్కు టర్నింగ్ పాయింట్గా నిలిచిందని, శాసనసభ తరువాత మంచి ఆఫర్లు వరిస్తున్నాయని చెబుతున్న ఇంద్రసేన నటించిన తాజా చిత్రం బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్. ప్రముఖ దర్శకుడు రవి చావలి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని ఎన్.రమేష్ కుమార్ నిర్మించారు. ఈ నెల 29న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇంద్రసేనతో జరిపిన ఇంటర్వ్యూ ఇది. శాసన సభ చిత్రం నటుడిగా ఎంతో గుర్తింపును తీసుకొచ్చింది. ఈ చిత్రం తరువాత మంచి ఆఫర్లు వస్తున్నాయి. కానీ బాధ్యతగా సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను.శాసనసభ సినిమా కంటే ముందే ఓకే చేసిన సినిమా బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్. ఈ చిత్రం కూడా నా కెరీర్ను మరో మెట్టు ఎక్కిస్తుందనే నమ్మకం వుంది. నేడు సమాజంలో జరుగుతున్న మోసాలు, బ్లాక్మెయిల్ చుట్టు అల్లుకున్న కథ ఇది. పూర్తి ఎంటర్టైన్మెంట్ లో ఆసక్తికరమైన స్క్రీన్ప్లే తో వుంటుంది. ప్రతి పాత్ర ఎంతో సహజంగా వుంటుంది. అంతేకాదు పతాక సన్నివేశాల్లోమంచి సందేశం వుంటుంది. శాసనసభలో నా పాత్ర పూర్తి సీరియస్ లుక్లో వుంటుంది. కానీ ఈ చిత్రంలో నా పాత్ర అందుకు పూర్తి విరుద్ధంగా ఎంటర్టైన్మెంట్గా వుంటుంది. నా బాడీలాంగ్వేజ్కు పర్ఫెక్ట్ సెట్ అయ్యే పాత్ర నాది. నటుడిగా మంచి స్కోప్ వున్న పాత్రం, నాకు చాలెంజింగ్గా అనిపించింది. సినిమా ప్రారంభంలో నెగెటివ్ షేడ్స్తో మొదలయ్యే నా పాత్ర చివరిలో తప్పు తెలుసుకుని రియలైజ్ అవుతాడు. తప్పకుండా నా పాత్ర అందరికి నచ్చుతుంది.

# చిరుత చంపేస్తుంది



మెగా హీరో రామ్ చరణ్ మొదటి సినిమా చిరుత వచ్చి 15 ఏళ్లు దాటిన విషయం తెల్సిందే. ఆ సినిమా తోనే హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శర్మ. ఆ సినిమాలో సంజన పాత్రకు ప్రాణం పోసింది అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అయితే చిరుత విజయాన్ని ఆమె సద్వినియోగం చేసుకోవడం లో విఫలం అయ్యింది. చిరుత సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన సమయంలో ఎంత అందంగా ఉందో ఇప్పటికి కూడా అదే అందంతో నేహా శర్మ సోషల్ మీడియాలో కన్నుల విందు చేస్తూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందంతో కన్నుల విందు చేసింది. చూపు తిప్పుకోనివ్వకుండా అందంగా ఈ అమ్మడు తాజా ఫోటో షూట్ తో ఆకట్టుకుంది. ఇండస్ట్రీ లో అడుగు పెట్టి 15 ఏళ్లు దాటినా కూడా నేహా శర్మ తన అందంతో ఇంకా చంపేస్తూనే ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సందీప్ వంగా సాధారణంగానే నేహా శర్మ చాలా అందంగా ఉంటుంది అనడంలో సందేహం లేదు. అలాంటిది వైట్ డ్రెస్ లో అది కాకుండా ఇలా అందాల ఆరబోత చేస్తూ మరింత అందంగా కనిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# లాంఛనంగా ప్రారంభమైన ఎఎ క్రియేషన్స్, ఆర్.కె. బ్యానర్స్




వైవిధ్యమైన చిత్రాలను రూపొందిస్తూ న్యూ టాలెంట్ను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశంతో క్రియేషన్స్, సినిమా బ్యానర్స్ ప్రొడక్షన్ నెం.1 మూవీ లాంఛనంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమాల్లో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. సూర్య ప్రకాష్ వేద దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రానికి ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సినిమాస్ అధినేత ఫణి ముత్యాల , రఘు కుంచే నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. జగన్ చావలి సినిమాటోగ్రఫీ అందించనున్న ఈ చిత్రానికి రఘు కుంచే సంగీతాన్ని అందిస్తున్నారు. జనవరి నుంచి షూటింగ్ను స్టార్ట్ చేసి ఏకధాటిగా చిత్రీకరణను జరపాలని ప్లాన్ చేసినట్లు మేకర్స్ తెలిపారు. సినిమాలో నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని చిత్ర యూనిట్ సభ్యులు పేర్కొన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.